بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ    وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 5

సంచిక 19

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**07 మే 2020, 13 రమజాన్ 1441, హి.ఖ, 07 హిజ్రత్ 1399, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِیْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

رَبَّنَا وَاٰتِنَا مَا وَعَدْتَّنَا عَلٰی رُسُلِكَ وَلَا تُخْزِنَا يَوْمَ الْقِيٰمَةِ ؕ اِنَّكَ لَا تُخْلِفُ الْمِيْعَادَ ۝

" ఓ మా ప్రభువు! నీ ప్రవక్తల ద్వారా నీవు మా కొరకు చేసిన వాగ్దానమును ప్రసాదించుము. ధర్మ నిర్ణయ దినమున మాకు అవమానమును కలిగింపకుము. నిశ్చయముగా నీవు నీ వాగ్దానమును భంగము చేయవు." (ఆలే ఇమ్రాన్: 195).

**బైఅత్ చేసినామని కేవలం నోటితో పలుకడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు. అల్లాహ్ తాలా మిమ్ములను సత్యవంతులుగా తీర్చిదిద్దమని దుఆలు చేయండి, అందుకు అనుగుణముగా ప్రయత్నించండి. ఈ విషయంలో నిర్లక్ష్యం అలసత్వంను వహించకూడదు. ఎల్లప్పుడు చురుకగా ఉండవలెను.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

జీవితము ఏదో ఒక రకముగా గడుస్తూనే ఉంటుంది. అధికశాతం ఒంటరిగానే జీవించడం జరుగుతుంది. కాని దేవుని ప్రేమలో, అభిమానంలో గడిచిపోయే జీవితమే శుభప్రదమైన జీవితము. ఉదాహరణకు చూసుకున్నచో ఒక వ్యక్తి వద్ద ఆరగించడానికి రుచికరమైన వంటకాలు, సౌందర్యవంతమైన భార్యలు, అతి విలువైన ప్రయాణ సాధనాలు ఉండి, పనులు చేయుటకు సేవకులు, పనివారు ఎల్లప్పుడు వారికి అందుబాటులో ఉంటున్నచో, అతని అంతము చివరికి ఏమగును?. ఈ సు:ఖాలు, భోగభాగ్యాలు శాశ్వతమైనవా?. అలా ఎన్నడు కాదు. చివరికి అన్ని అంతరించిపోవును. పురుష సంకల్ప జీవితంను చూసి దేవదూతలు కూడ ఆశ్చర్యపోవాలి. వారి స్థిరత్వమును, స్వచ్ఛతను, విధేయతను చూసి దేవదూతలు కూడ విస్మయం చెందాలి. అల్లాహ్ తాలా పురుషసంకల్ప జీవితం లేని వారిని ఇష్టపడడు. ఒకవేళ తమ కర్మలతో భూమ్యాకాశములను నింపినను, కాని ఆ కర్మలలో అంకితభావం లేనిచో వాటికి ఏ మాత్రం విలువ లేదు. మానవుడు సత్యవంతుడు, అంకితభావం కలవాడుగా మరనంత వరకు అతని నమాజ్‌లు కూడ అతనిని నరకంనకే తీసుకవెళ్ళునని దైవ గ్రంథము ద్వారా తెలుస్తుంది. పూర్తి స్వచ్ఛతను, అంకితభావంను కలుగనంత వరకు కపటము వ్రేళ్లతో బయటకు వెళ్ళదు. పూర్తి విధేయుడిగా మారిన తరువాతయే సత్యత, స్వచ్ఛత లభించును. విషపూరితమైన దాంబికత్వము, పిరికితనం కూడ దాని వలన దూరమవుతుంది.

నేటి కాలము కష్టములతో కూడినది. ఏ యువకుడు కూడ ప్రస్తుతం నాకు 18,19 సంవత్సరాల వయస్సుయే కదా, ఇంకా చాలా జీవితం మిగిలి యున్నదని భావించకూడదు. ఆరోగ్యవంతుడు తన ఆరోగ్యమును చూసి గర్వించకూడదు. అదే విధముగా సు:ఖ శాంతులు, భోగభాగ్యాలు కలిగిన వ్యక్తులు తమ భోగభాగ్యాలను చూసి త్రుల్లి పడకూడదు. కాలం మారుతుంది. ఇదే చివరి కాలం. అల్లాహ్ తాలా సత్యవంతున్ని, దుష్టుడిని పరిక్షించాలని నిశ్చయించుకున్నాడు. కావున సత్యవంతులు వారి అంకితభావంను నిరూపించుకోవలసిన సమయమిది. చివరి అవకాశంను కల్పించడం జరిగింది. ఈ అవకాశం మరల తిరిగి రాదు. అవతారపురుషుల భవిష్యవాణులన్ని ఈ కాలమునకు చెందినవే. అందుకే సత్యతను నిరూపించుకొనుటకు, సేవలు చేసుకొనుటకు మానవజాతికి ఈ చివరి అవకాశంనే కల్పించడం జరిగింది. దీని తరువాత ఎలాంటి అవకాశం లభించదు. ఈ అవకాశంను దుర్వినియోగం చేసుకున్న వారి కన్న దురదృష్టవంతులు మరేవరు ఉంటారు.

బైఅత్ చేసినామని కేవలం నోటితో పలుకడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు. అల్లాహ్ తాలా మిమ్ములను సత్యవంతులుగా తీర్చిదిద్దమని దుఆలు చేయండి, అందుకు అనుగుణముగా ప్రయత్నించండి. ఈ విషయంలో నిర్లక్ష్యం అలసత్వంను వహించకూడదు. ఎల్లప్పుడు చురుకగా ఉండవలెను. నేను బోధించిన బోధనలను తూచ తప్పకుండా పాటించుటకు ప్రయత్నించగలరు. నేను చూపిన మార్గమునే అనుసరించుము. అబ్దుల్ లతీఫ్‌గారి ఆదర్శమును ఎల్లప్పుడు తమ ముందు ఉంచుకొనుము. వారి ద్వారా ఏ విధమైన సత్యత, విధేయతకు చెందిన లక్షణాలు బహిర్గతమైనవో చూడండి. ఈ ఆదర్శమునే అల్లాహ్ తాలా మీకోసం నిశ్చయించెను. పరస్పరం కలుసుకొనుము. ఈ ప్రపంచం కొన్ని రోజులకు చెందినదే. ఒకరోజు నేను ఉండను, మీరు ఉండరు, మరేవరు ఉండరు. అలాంటి ఒక రోజు తప్పక వచ్చును. ఇదంతయు అడివిగా వదిలివేయబడును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత మదీనా ఎలా మారింది. అన్ని స్థితులలో మార్పులు ఉండును. కావున అట్టి మార్పును గుర్తుంచుకొనుము. తుది క్షణాలను గూర్చి ఆలోచించుము. రాబోవు తరాల వారు మీ వైపు చూసేదరు. మీ నడవడికనే చూసేదరు. ఒకవేళ మీరు పూర్తి సత్యతతో నా బోధనలను అనుసరించనిచో రాబోవు తరాల వారిని నాశనం చేసినవారగుదురు.

మానవుని స్వభావంలోనే అనుసరించు లక్షణం గలదు. అతడు ఉదాహరణతో త్వరగా పాఠం నేర్చుకుంటాడు. ఒక త్రాగుబోతు ఇతరులను త్రాగకూడదని, ఒక వ్యభిచారి మరొకరితో వ్యభిచారం చేయకూడదని, ఒక దొంగ మరొకరితో దొంగతనం చేయకూడదని ఉపదేశం చేసినచో ఇతరులకు ఆ ఉపదేశం ఎంతటి ప్రయోజనంను కలిగించును. పైగా వీడు పెద్ద వెదవా, స్వయముగా వీడు ఆ పనులను చేస్తూ ఇతరులను చేయకూడదని హెచ్చరిస్తున్నాడని ఇతరులు తిట్టుకొందురు. ఒకరు స్వయముగా చెడుకు అలవాటు పడి ఇతరులను చెడు చేయకుము అని తెల్పినచో వాస్తవానికి అతడు ఇతరులను మోసం చేయుచున్న వాడగును. ఇతరులకు హితోపదేశం చేయువారు స్వయముగా ఆచరించనిచో వారు అవిశ్వాసులగుదురు. తమ ఘటణలను ఉదాహరణగా వదలివెళ్ళడం జరుగుతుంది. ఇలాంటి ఉపదేశాల వలన ప్రపంచానికి చాలా పెద్ద నష్టటం వాటిల్లును.

## ఖాదియాన్ దారుల్ అమాన్‌లో ఉపశాఖల వార్షిక సమావేశాల నిర్వాహణ:

**సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కరుణతో భారతదేశపు ఉపశాఖల (అన్సారుల్లాహ్, ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమాఅల్లాహ్) వార్షిక ఇజ్తిమాల కొరకు 16,17,18 అక్టోబర్, 2020 తేది (శుక్రవారం, శనివారం, ఆదివారం)లను అనుమతించ్చారు.**

**కావున ఉపశాఖలకు చెందిన సభ్యులు మరియు సభ్యురాల్లందరు ఖాదియాన్ దారుల్ అమాన్‌లోని ఆధ్యాత్మిక వాతవరణంలో నిర్వహించే ఈ వార్షిక సమావేశంలో పాల్గొనుటకు నేటి నుండే దుఆలు చేస్తూ సంకల్పంతో సన్నహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

**ఉపవాస వ్రతం:-**

అరబీ భాషలో ఉపవాసమును లేదా రోజాను "సౌమ్" అని అంటారు. సౌమ్ అనగా అనవసరపు విషయాలను మాట్లాడకుండా, అన్నపానియాలు సేవించకుండా ఉండటం అని అర్థం. ధర్మ శాస్త్రము ప్రకారము. ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు అన్నపానియాలను, దురలవాట్లను, చెడు సహవాసాలను వదిలివేయడం అని భావం.

ఉపవాసము ఒక నియమబద్ధమైనదై పవిత్రతను వృద్ధి పర్చును. ఆత్మీయాభివృద్ధి కోరువారికి ఇది సులభసాధనము. ఉపవాసము ఉన్న వ్యక్తి దేవుని సర్వ కృపావరముల విషయమై తెలిసినవాడు కాగలడు. అట్టి కృపావరములను లాభదాయకమైన రీతిని ఉపయోగించుకొనుటకు ఈ ఉపవాసము ఎంతో ఉపకరించును.

**ఉపవాస ఆదేశం:-**

హిజ్రి శకం ప్రారంభమైన 18 నెలలకు మదీనాలో ముస్లింలు రమజాన్ మాసము నందు ఉపవాసాలను విధిగా (ఫర్జ్‌గా) పాటించాలని ఆదేశం వచ్చింది. **" యా అయ్యు హల్లజీన ఆమనూ కుతిబ అలైకుముస్సియామ్ "** ( బఖ్రాహ్: 183)

అనువాదం: ఓ విశ్వాసులారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది.

రమజాన్ మాసంలో ఉపవాసములను పాటించడం తప్పనిసరి. ఈ విషయమును పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీసులలో స్పష్టముగా పేర్కొనబడింది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షాబాన్ మాసపు చివరిలో రమజాన్ ప్రాముఖ్యతను తెల్పుచూ ఒకసారి ఇలా ప్రసంగించిరి:

" ప్రజలారా! మీ కోసం ఎంతో శుభప్రదమైన , ఉన్నతమైన ఒక మాసము వస్తుంది. ఆ మాసములో వేయి నలల కన్న ఉత్తమమైన ఒక రేయి గలదు. దేవుడు ఆ మాసములో మీకు ఉపవాసములను పాటించుటను విధిగావించెను"

(బైహఖీ)

**ఉపవాస ప్రాముఖ్యత:-**

పవిత్ర ఖుర్ఆన్ ప్రకారం ఉపవాస వ్రతం దైవ గ్రంథాలన్నింటిలోను విధిగా నిర్ణయించబడింది. మానవుని మానసికి, ఆధ్యాత్మిక శిక్షణలకు, ఉపవాస వ్రతానికి ఒక ప్రత్యేక అనుబంధము గలదు. అందుకే అల్లాహ్ తాలా ప్రతి యుగంలో తన దాసుల శిక్షణ కోసం ఉపవాసమును పాటించుటను విధిగా నిర్ణయించాడు దీనికి మరేలాంటి ఆరాధన కూడ ప్రత్యామ్నాయ ఆరాధన కాజాలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపవాస వ్రత ప్రాముఖ్యతను తెల్పుచూ ఇలా బోధించిరి.

" ఏ వ్యక్తి అయినా ధర్మశాస్త్ర పరమైన కారణం లేకుండా రమజాన్ మాసములోని ఒక్క ఉపవాసమునైన వదిలి వేసినచో అతను ఆ తరువాత జీవితాంతము ఉపవాసములు పాటించినను అవి వదిలి వాటికి సమానం కాజాలవు. "

(తిర్మిజి, అబూదావూద్).

## శుభప్రదమైన రమజాన్‌తో తహ్‌రీకె జదీద్‌నకు గల లోతైన అనుబంధము

తహ్‌రీకె జదీద్ స్థాపకులు హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా (రజి), శుభప్రదమైన రమజాన్ మాసముతో తహ్‌రీకె జదీద్‌నకు గల లోతైన అనుబంధమును వివరించుచూ ఇట్లు ప్రస్తావించిరి

"మీరు రమజాన్ ద్వారా ప్రయోజనము కోరుచున్నచో తహ్‌రీకె జదీద్‌ను అనుసరించుము. **సాధారణ జీవితము గడుపుట, శ్రమించుట, త్యాగమును అలవర్చుకొనుటయే తహ్‌రీకె జదీద్.** మీకు ఈ పాఠము నేర్పుటకే రమజాన్ వస్తూ వుంటుంది. కనుక ఏ ఉద్దేశముకై రమజాన్ వచ్చినదో ఆ ఉద్దేశమును పొందుటకు కృషి చేయుము. తన రమజాన్ తహ్‌రీకె జదీద్‌ను తలపించే విధముగా, తన తహ్‌రీకె జదీద్ రమజాన్‌ను తలపించే విధముగా ప్రతి ఒక్కరు ప్రయత్నించవలెను. రమజాన్ మన అహంను చంపవలెను. తహ్‌రీకె జదీద్ మన ఆత్మకు నూతనోత్తేజాన్ని కలిగించవలెను. రమజాన్‌తో లబ్ధిపొందమని మీతో నేను అను ఉద్దేశమేమనగా మీరు తహ్‌రీకె జదీద్ ఉద్దేశాలను, లక్ష్యాలను రమజాన్ కోణంలో అర్థం చేసుకొనుము. తహ్‌రీకె జదీద్ వైపు దృష్టి మళ్ళించమని నేను మీకు చెప్పడమనగా రమజాన్ స్థితిగతులను తమలో అలవర్చుకొనుమని అర్థము. నిజమైన, వరుస త్యాగమును అలవర్చుకొనుము. **స్వచ్ఛమైన త్యాగము చేయనిదే గడిచిన రమజాన్ వాస్తవానికి రమజాన్ కాదు. ఆత్మకు నూతనోత్తేజాన్ని కలిగించకుండా గడిచినది తహ్‌రీకె జదీద్ కాదు.**"

(జుమా ప్రసంగము: దివి 4 నవంబరు 1938)

ఈ విషయము గురించి 11 నవంబరు 1938 తేదీన ప్రసంగించిన ఖుత్బా చివరలో తహ్‌రీకె జదీద్ చందాదారుల కొరకు ప్రత్యేక దుఆలకు పిలిపునిచ్చుచు ఇట్లు తెలిపిరి.

"రమజాన్ మాసములో రానున్న తుది పక్షము రోజులను గత తహ్‌రీకె జదీద్ త్యాగాలకు కృతజ్ఞతలు తెలుపటకు, భవిష్యత్తులో శక్తి లభించుటకు వినియోగించుము. గతములో త్యాగము సమర్పించు అనుగ్రహము పొందిన వారు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపవలెను. దుఆ చేయు ప్రతి వ్యక్తి త్యాగము చేసిన ప్రతి ఒక్కరి కొరకు దుఆ చేయవలెను. ధర్మ వైభవము, జమాఅతు అభివృద్ధికై తాను సమర్పించిన త్యాగము వలన అల్లాహ్ అతని పై అనుగ్రహములు, వరములు కురిపించుగాక! ఎంతటి ప్రేమ, స్వచ్ఛతతో అతడు అల్లాహ్ మార్గములో త్యాగము చేసినాడో అదే స్థాయిలో అతనికి అల్లాహ్ ప్రేమ, శుభములు కలుగుగాక!"

(అల్ ఫజల్: 15 నవంబరు 1938, పేజి 4)

దిన పత్రిక అల్‌ఫజల్ 29 నవంబర్ 1938 ప్రకటన ప్రకారము అహ్మదియ్యా సంస్థ నిష్ఠాపరులైన సభ్యులు రమజాన్ మాసపు 15 రోజులలోనే తమ వాగ్దానము మేరకు తహ్‌రీకె జదీద్ చందాను 100% అందించి అల్లాహ్ అనుగ్రహ, శుభములను పొందుటకు ప్రయత్నించు ఆచారము కొనసాగుచున్నది. అల్లాహ్ దయ వలన మనము మన జీవితములో మరొకసారి ఆకాశపు ఏనలేని అనుగ్రహములు, శుభములు గల రమజాన్ మాసములో అడుగు పెట్టబోవుచున్నాము. కావున తహ్‌రీకె జదీద్ సహాయకులు జమాఅతు గత గొప్ప సాంప్రదాయమును కొనసాగించుచు **20 రమజాన్ అనగా 14 మే 2020 వరకు తాము వ్రాయించిన చందాలను పూర్తిగా అందించి హజ్రత్ అమీరుల్ మూమినీన్ గారి ఆమోదిత దుఆల నుండి కూడ పెద్ద భాగము పొందగలరు.** అల్లాహ్ మనందరికి ఈ అమూల్యమైన అనుగ్రహము ప్రసాదించుగాక! ఆమీన్

గౌ॥ జిల్లా/స్థానిక అమీర్లు, అధ్యక్షులు/తహ్‌రీకె జదీద్ కార్యదర్శులు, ముబల్లిఘ్ ఇంచార్జి గార్లను కోరునది ఏమనగా! దయచేసి తమ తమ జమాఅతులలో వంద శాతం చందా చెల్లించిన వారి జాబితాలను 14 మే 2020 లోపు పోస్టు ద్వారా, 20 మే 2020 వరకు ఫ్యాక్స్ లేదా ఇ-మెయిల్ ద్వారా వకాలతె మాల్ తహ్‌రీకె జదీద్ ఖాదియాన్‌నకు పంపగలరు. ఇటుల అన్ని జమాఅత్‌లను కలిపి ఒకే జాబితా 29 రమజాన్ సామూహిక దుఆ కొరకు సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారికి పంపబడును. జజాకుముల్లాహ్.

ఇట్లు

వకీలుల్ మాల్ తహ్‌రీకె జదీద్ ఖాదియాన్.

# జుమా ప్రసంగం

నేటి పరిస్థితులను దృష్టియందుంచుకొని, ఇక్కడి ప్రభుత్వాలు చేసిన చట్టాలను అనుసరించి ప్రజలను ఎదురెదురుగా క్రమ బద్ధముగా కూర్చొబెట్టుకొని, నమాజ్ సల్పువారిని ఎదురుగా కూర్చొబెట్టుకొని, ప్రసంగాన్ని వినేవారిని ఎదురుగా కూర్చొబెట్టుకొని జుమా ప్రసంగాని ఇవ్వడం సాధ్యం కాదు. కావున చట్టాలకు లోబడి నేటి జుమా కొరకు అనుమతించబడిన మేరకే నేను మస్జిద్‌లో నుండే ఖుత్బా ఇచ్చుటకు ఇక్కడ ఏర్పాట్లు చేయడం జరిగింది.

ఇప్పుడు నేను జుమా ప్రసంగ అంశాన్ని ప్రారంభిస్తున్నాను. రెండు జుమాలకు ముందు హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి గారి ప్రస్తావన జరిగినది. లేదా జరుగుచుండెను. వారు జమల్ యుద్ధంలో వీరమరణం పొందారు. ఈ విషయాన్ని గూర్చి తరువాత ఖుత్బాలో వివరిస్తానని నేను ఆ జుమాలో చెప్పాను. కావున నేడు ఆ విషయాన్ని గూర్చి ప్రస్తావించెదను. ఈ ప్రస్తావనలో జమల్ యుద్ధమును గూర్చి తలెత్తునట్టి కొన్ని ప్రశ్నలకు సాధ్యమైనంత మేరకు సమాధానాలు కూడ లభించును.

హజ్రత్ ఉమర్ మృతి చెందు సమయం ఆసన్నమైనప్పుడు, మీ తరువాత ఎవరిని ఖలీఫాగా ఎన్నుకోవాలనే విషయంపై ఒక వాగ్మూలాన్ని ఇవ్వండని ప్రజలు విన్నవించు కున్నారు. అందుకు వారు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందునప్పుడు తమ ప్రీతిని కనబర్చిన అనుచరులను గాకుండా నేను మరెవరిని కూడ ఈ ఖిలాఫత్ కొరకు అర్హులుగా భావించడం లేదని సమాధానమును నిచ్చారు.

హజ్రత్ ఉమర్ రజి మృతి చెందినప్పుడు మేము వారిని తీసుకొని బయలుదేరాము. కాలి నడకన వెళ్ళుచున్నాము. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి హజ్రత్ ఆయిషా గారికి అస్సలాము అలైకుం అని తెల్పి, ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి మీ నుండి అనుమతిని కోరుచున్నారని విన్నవించు కొనిరి. అందుకు ఆయిషా రజి వారిని లోనికి తీసుకరమ్మని అనుమతి నిచ్చారు. అందుకు మేము వారిని లోనికి తీసుకొని వెళ్ళాము. అక్కడ వారిని వారి ఇద్దరు మిత్రులతో పాటు సమాధి చేశాము.

అల్లాహ్ తాలా అహ్మదీయులందరికి ఈ రోజులలో అధికముగా దుఆలు చేయు భాగ్యమును కల్పించుగాకా! ప్రభుత్వ సూచనలను పాటిస్తూ, తమ గృహాలను శుభ్రముగా ఉంచుకొందురు గాకా! ఇండ్లను కడుక్కోవాలి. డెటాయిల్ వంటి వాటిని ఇంట్లో చల్లుకోవాలి. అల్లాహ్ తాలా అందరిని కరుణించుగాకా! అనుగ్రహించుగాకా! మొత్తానికి ఈ రోజులలో ప్రత్యేక శ్రద్ధతో దుఆలు చేయవలెను. అల్లాహ్ తాలా అందరికి ఇందుకు అవకాశం కల్పించుగాకా!.

సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 03 ఏప్రిల్ 2020 ( 03 షహాదత్ 1399 హి.ష) తేదీన ఖిలాఫత్ కార్యాలయము నుండి అందించిన అమూల్యమైన సందేశం.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

నేటి పరిస్థితులను దృష్టియందుంచుకొని, ఇక్కడి ప్రభుత్వాలు చేసిన చట్టాలను అనుసరించి ప్రజలను ఎదురెదురుగా క్రమ బద్ధముగా కూర్చొబెట్టుకొని, నమాజ్ సల్పువారిని ఎదురుగా కూర్చొబెట్టుకొని, ప్రసంగాన్ని వినేవారిని ఎదురుగా కూర్చొబెట్టుకొని జుమా ప్రసంగాని ఇవ్వడం సాధ్యం కాదు. కావున చట్టాలకు లోబడి నేటి జుమా కొరకు అనుమతించబడిన మేరకే నేను మస్జిద్‌లో నుండే ఖుత్బా ఇచ్చుటకు ఇక్కడ ఏర్పాట్లు చేయడం జరిగింది. నేడు ఈ మస్జిద్‌లో నా ఎదురుగా ఎవరు ఉన్నా లేకున్నా ప్రపంచములో ఈ ఖుత్బాను వినేవారి సంఖ్య వేల నుండి లక్షల వరకు గలదు. ఈ ఆరాధనలను కొనసాగించుటకు మనము ఎల్లప్పుడు ప్రయత్నిస్తూనే ఉండాలి. దుఆలు కూడ చేస్తూ ఉండాలి. అల్లాహ్ తాలా పరిస్థితులను చక్కదిద్దుగాకా!, ఈ వైరస్‌ను కూడ దూరం చేయుగాకా!, గతంలో మస్జిద్‌లకు ఉన్నటువంటి వైభవాలు మరల తిరిగి వచ్చుగాకా!.

ఇప్పుడు నేను జుమా ప్రసంగ అంశాన్ని ప్రారంభిస్తున్నాను. రెండు జుమాలకు ముందు హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి గారి ప్రస్తావన జరిగినది. లేదా జరుగుచుండెను. వారు జమల్ యుద్ధంలో వీరమరణం పొందారు. ఈ విషయాన్ని గూర్చి తరువాత ఖుత్బాలో వివరిస్తానని నేను ఆ జుమాలో చెప్పాను. కావున నేడు ఆ విషయాన్ని గూర్చి ప్రస్తావించెదను. ఈ ప్రస్తావనలో జమల్ యుద్ధమును గూర్చి తలెత్తునట్టి కొన్ని ప్రశ్నలకు సాధ్యమైనంత మేరకు సమాధానాలు కూడ లభించును.

హజ్రత్ ఉమర్ రజి తమ మరణం కంటే ముందు ఖిలాఫత్ కొరకు ఒక కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కమిటిని గూర్చి సహి బుఖారిలోని ఒక హదీస్‌లో చాలా వివరముగా గలదు. హజ్రత్ ఉమర్ మృతి చెందు సమయం ఆసన్నమైనప్పుడు, మీ తరువాత ఎవరిని ఖలీఫాగా ఎన్నుకోవాలనే విషయంపై ఒక వాగ్మూలాన్ని ఇవ్వండని ప్రజలు విన్నవించు కున్నారు. అందుకు వారు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందునప్పుడు తమ ప్రీతిని కనబర్చిన అనుచరులను గాకుండా నేను మరెవరిని కూడ ఈ ఖిలాఫత్ కొరకు అర్హులుగా భావించడం లేదని సమాధానమును నిచ్చారు. ఆ తరువాత వారు అనగా హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అలీ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ సఅద్ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గార్ల పేర్లను ప్రస్తావించారు. మరల వారు అనగా ఉమర్ రజి అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి మీతో పాటు కమిటిలో ఉండును గాని, అతనికి ఖిలాఫత్‌లో ఎలాంటి హక్కులేదు అని తెల్పినారు. మొత్తానికి అబ్దుల్లాహ్‌ను సంతృప్తి పర్చుటకొరకు ఈ విషయాన్ని తెలుపడం జరిగింది. మరల వారిట్లనిరి: ఒకవేళ సఅద్ ఖలీఫాగా ఎన్నుకోబడినచో వారే ఖలీఫాగా కొనసాగుదురు. అలా కానిచో మీలో నుండి ఎవరు ఖలీఫాగా ఎన్నుకోబడినను వారు

సఅద్‌తో సహాయ సహకారములు తీసుకోగలరు. నేను వారిని పదవి నుండి ఎందుకు తొలిగించ లేదనగా వారు ఏ పనిని కూడ చేయలేనని తెలుపే వారు కాదు. పైగా వారు ఎలాంటి అపహరణము చేయలేదు. మరల వారిట్లనిరి. నా తరువాత ఎవరు ఖలీఫాగా ఎన్నుకోబడినను నేను వారికి తెలియజేయున దేమనగా ముందుగా వారు ముహాజిర్ల హక్కులను చెల్లించుటకు, వారి గౌరవ మర్యాదలను కాపాడుటకు కృషి చేయవలెను. అదే విధముగా అన్సార్‌లతో ఉత్తమముగా వ్యవహరించవలెను. వారు ముహాజిర్లకు తమ విశ్వాసాన్ని కాపాడుకొనుటకు తమ తమ గృహాలలో చోటు ఇచ్చారు. కావున వారిలో అర్హత గల వారికి పదవులు ఇవ్వవలెను. ఆపై నగర ప్రజలందరిని ఉత్తమముగా చూసుకోవాలని నేను వారికి సూచిస్తున్నాను. ఎందుకనగా వారు ఇస్లాం ధర్మమునకు ఆశ్రయమిచ్చారు. ధనాన్ని ఖర్చు చేశారు. శత్రువులు చింతించునట్లుగా పోరాడారు. వారి అవసరాల కొరకు ఖర్చు చేయగా మిగిలిన ధనమును కూడ వారి ప్రీతితోనే తీసుకోగలరు. మరల నేను అరబ్‌కు చెందిన గ్రామీణ ప్రజలతో మర్యాదగ వ్యవహరించమని కోరుచున్నాను. ఎందుకనగా వారు అరబ్‌లకు మూలం. ఇస్లాంకు ప్రాణం. వారి అవసరాలను మించిన వాటిని వారి నుండి సేకరించి మరల వారిలో ఉన్నటు వంటి నిస్సహాయులకు వాటిని అందించగలరు. మరల ప్రజల నుండి వాగ్దానం తీసుకొను వారిని నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించుచున్నాను. వారి వాగ్దానాలను వారి కొరకు నెరవేర్చవలెను. వారి రక్షణ కొరకు వారి నుండి సస్వంరక్షము చేయుము. వారి శక్తి సామర్థ్యముల మేరకు వారి నుండి పన్నులు సేకరించవలెను.

హజ్రత్ ఉమర్ రజి మృతి చెందినప్పుడు మేము వారిని తీసుకొని బయలుదేరాము. కాలి నడకన వెళ్ళుచున్నాము. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి హజ్రత్ ఆయిషా గారికి అస్సలాము అలైకుం అని తెల్పి, ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి మీ నుండి అనుమతిని కోరుచున్నారని విన్నవించుకొనిరి. అందుకు ఆయిషా రజి వారిని లోనికి తీసుకరమ్మని అనుమతినిచ్చారు. అందుకు మేము వారిని లోనికి తీసుకొని వెళ్ళాము. అక్కడ వారిని వారి ఇద్దరు మిత్రులతో పాటు సమాధి చేశాము. వారి ఖనన కార్యక్రమము పూర్తి అయిన తరువాత హజ్రత్ ఉమర్ రజి పేర్కొన్న వారందరు ఏకమయ్యారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గారు వారితో మీ వ్యవహారమును మీలోని ముగ్గురు వ్యక్తులకు అప్పగించండి అని తెల్పిరి. హజ్రత్ జుబైర్ రజి లేచి నిలబడి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజికు నేను నా హక్కును ఇస్తున్నానని తెల్పినారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి గారు హజ్రత్ అలీ రజిమరియు హజ్రత్ ఉస్మాన్ రజి గార్లతో మీలో నుండి ఎవరైతే ఈ వ్యవహారము నుండి తప్పుకుంటారో మిగిలిన వారికి ఈ వ్యహారమును అప్పగించెదము, అల్లాహ్ మరియు ఇస్లాం వారిని రక్షించును. అతని దృష్టిలో అనగా దేవుని దృష్టిలో ఎవరైతే గొప్పవారో వారినే అతడు ఎన్నుకొనును అని తెల్పిరి. ఈ విషయము ఇరువురు మహాత్ములను మౌనం వహించునట్లు చేసింది. అనగా వారు ఇందుకు ఎలాంటి సమాధానమును ఇవ్వలేదు. అందుకు మరల హజ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి వారితో మీరు ఈ వ్యవహారమును నాకు వదిలివేయుదురా?. ఈ విషయంలో అల్లాహ్ నాకు మార్గదర్శనం చేయును. మీలో ఎవరైతే అల్లాహ్ దృష్టిలో గొప్పవారో వారిని ఎన్నుకొను విషయంలో ఎలాంటి పొరపాట్లు జరుగవు అని వారికి నచ్చజెప్పారు. అందుకు వారు మంచిది అని తెల్పిరి. అప్పుడు అబ్దుర్రహ్మాన్ రజి గారు వారి ఇరువురిలో ఒకరి చేయి పట్టుకొని ప్రక్కకు తీసుకవెళ్ళి వారితో ఇట్లనిరి. మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు బంధువులు. ఇస్లాంలో మీకు ఒక గొప్ప స్థానము గలదు. ఈ విషయం మీకు కూడ తెలుసు. అల్లాహ్ తాలాయే మీ పర్యవేక్షకుడు. ఒకవేళ నేను మిమ్ములను ఖలీఫాగా ఎన్నుకున్నచో మీరు తప్పకుండా న్యాయాన్ని పాటించెదరా?. ఒకవేళ నేను ఉస్మాన్ రజి ను ఖలీఫాగా ప్రకటించినచో మీరు వారి మాట వినగలరా?, వారి ఆదేశాలను పాటించగలరా? అని అడిగెను. మరల హజ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి గారు రెండవ మహాత్మున్ని ప్రక్కకు తీసుకవెళ్ళి పై విధముగానే ప్రశ్నించిరి. ఇరువురి నుండి ఖచ్చితమైన వాగ్దానం తీసుకున్న తరువాత వారు ఉస్మాన్ రజి మీరు చేతిని ఎత్తండి అని తెల్పి, ఆ తరువాత వారు ఉస్మాన్ రజి గారి బైఅత్ చేసినారు. హజ్రత్ అలీ రజి కూడ వారి బైఅత్ చేశారు. వంశస్థులు కూడ ఇంటి లోపలికి వచ్చారు. వారు కూడ వారి రజి బైఅత్ చేశారు. ఇది బుఖారికి చెందిన కథనము. (సహి బుఖారి ఖితాబుల్ ఫజాయిల్ అస్సహాబు అన్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ ఖిస్సతుల్ బైఅతు హదీస్ 3700)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు హజ్రత్ ఉస్మాన్ రజిను ఖలీఫాగా ఎన్నుకొను ప్రక్రియను గూర్చి వివరిస్తూ ఈ విధముగా తెల్పినారు: హజ్రత్ ఉమర్ రజి గాయపడినప్పుడు, ఇక తనకు రోజులు సమీపిస్తున్నాయని వారు అర్థం చేసుకున్నారు. కావున వారు ఆరుగురు వ్యక్తులను గూర్చి వాగ్మూలంను ఇచ్చారు. ఆ ఆరుగురు వ్యక్తులే తమరిలో ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోవలెనని సూచించారు. ఆ ఆరుగురు వ్యక్తుల పేర్లు ఈ విధముగా గలవు. హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత్ సఅద్ బిన్ వఖాస్ రజి, హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ తల్హా రజి. వీరితో పాటు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్‌ను కూడ ఆ కమిటిలో సలహా సభ్యునిగా నియమించారు కాని, ఖిలాఫత్ విషయంలో ఎలాంటి హక్కును కల్పించలేదు. వీరందరు మూడు రోజులలో తీర్మాణమును చేసుకోవాలని వాగ్మూలము నిచ్చిరి. ఆ మూడు రోజులు సుహైబ్ రజిను నమాజ్‌లు చదువించుటకు ఇమాంగా నియమించాలని సూచించారు. సలహాలు, సూచనల పర్యవేక్షణ బాధ్యతలను మిఖ్దాద్ బిన్ అస్వద్ రజిగారికి అప్పగించారు. ఆపై వారందరిని ఒకచోట ఏకం చేసి తీర్మానించు కొనుటకై ఒత్తిడి తీసుక రావలెనని, స్వయముగా ఖడ్గము తీసుకొని తలుపుల వద్ద కాపాల కాయమని కూడ ఆదేశించారు. ఎవరినైతే అధికులు ఎన్నుకొందురో ప్రజలు వారి బైఅత్ చేయవలెనని, ఎవరైన వ్యతిరేకించినచో వారిని హతమార్చుమని, కాని ఒకవేళ రెండు వైపుల ముగ్గురు ముగ్గురుగా ఎన్నిక జరిగినచో అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఎవరికి మద్దతి నిచ్చెదరో వారు ఖలీఫాగా ప్రకటించబడుదురు. ఒకవేళ వారు ఈ తీర్మాణమును అంగీకరించనిచో ఏ పక్షము వైపున అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఉండునో






వారే ఖలీఫాగా ప్రకటించబడుదురు అని సూచనలు చేశారు. చివరికి ఆ 5గురు అనుచరులు సలహాలు సంప్రదింపులు జరిపారు. 5 గురే ఎందుకనగా హజ్రత్ తల్హా రజి ఆ సమయంలో మదీనాలో లేరు. 5గురు సభ్యులే అయినా కూడ ఎలాంటి స్పష్టమైన ఫలితము వెలువడలేక పోయింది. చాలా పెద్ద చర్చ జరిగిన తరువాత హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి " మంచిది. ఎవరైనా తమ పేరును వెనుకకు తీసుకోవాలని భావించినచో వారు చెప్పవచ్చును " అని సలహా నిచ్చారు. అప్పుడు అక్కడ ఉన్నవారందరు మౌనాన్ని ప్రదర్శించారు. అందుకు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గారే అందరి కంటే ముందు తమ పేరు వెనుకకు తీసుకుంటు న్నట్లుగా ప్రకటించారు. ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ రజి తన పేరును వెనుకకు తీసుకొన్నారు. ఆ తరువాత మరో ఇద్దరు కూడ తమ పేర్లను వెనుకకు తీసుకున్నారు. కాని హజ్రత్ అలీ రజి మౌనంగానే ఉండి పోయారు. ఎలాంటి పక్షపాతంను వహించకుండా తీర్మాణం చేయుదునని వారు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి తో వాగ్దానం తీసుకొనిరి. అనగా అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి తీర్మాణం చేయునప్పుడు ఎలాంటి పక్షపాతంను ప్రదర్శించరని అర్థం. మొత్తానికి అబ్దుర్రహ్మాన్ రజి వాగ్దానం చేసెను. ఆ తరువాత పనులన్ని అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజికు అప్పగించారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి మూడు రోజులు మదీనాలోని ప్రతి ఇంటికి వెళ్ళి ఆ ఇంట్లో ఉన్నటువంటి స్త్రీ, పురుషులను మీరు ఎవరిని ఖలీఫాగా ఎన్నుకోవాలని చూస్తున్నారని వారి అభిప్రాయాలను సేకరించారు. అందరు హజ్రత్ ఉస్మాన్ రజి గారి ఖిలాఫత్ తమకు ఆమోదయోగ్యమని తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అలా అబ్దుర్రహ్మాన్ రజి గారు హజ్రత్ ఉస్మాన్ రజి గారి పక్షమున తమ తీర్మాణమును వినిపించారు. అలా ఉస్మాన్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు.

(సేకరణ: ఖిలాఫతే రాషిదహ్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 15, పుట 488-489)

ఇది హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారి వివరణ. చారిత్రక పుస్తకాలను అనుసరించి గలదు.

బుఖారి విశ్లేషణలో ఒకటైన ఫతహుల్ బారిలో ఈ విధముగా పొందు పర్చబడింది. హజ్రత్ ఉమర్ రజి వాగ్మూలం వ్రాయిస్తున్న సమయంలో హజ్రత్ తల్హా రజి మదీనాలో లేరు. బహుశ హజ్రత్ ఉమర్ రజి మృతి చెందిన తరువాతయే మదీనాకు వచ్చి ఉండవచ్చును. మరి కొందరు సలహాలు సంప్రదింపులు పూర్తి అయినా తరువాత వారు వచ్చినట్లు పేర్కొన్నారు. మరొక కథనము ప్రకారం బహుశా ఇదే సత్యమై ఉండవచ్చును. ప్రజలు హజ్రత్ ఉస్మాన్ రజి గారి బైఅత్ చేసిన తరువాత మదీనాకు తిరిగి వచ్చారు.

( ఫతహుల్ బారి, షరహ్ సహి బుఖారి, సంపుటి 7, పుట 69, కితాబుల్ ఫజాయిల్ అస్సహాబు న్నబి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 3700, ప్రచురణ దారుల్ మఅరుఫ బెహరూత్, మక్తబత షామిలతు)

మొత్తానికి హజ్రత్ ఉస్మాన్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. అలా ఈ ఖిలాఫత్ వ్యవస్థ క్రమంగా కొనసాగుతూ ఉండెను. కాని హజ్రత్ ఉస్మాన్ అమరుడైనప్పుడు ప్రజలందరు హజ్రత్ అలీ రజి వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చారు. వారిలో అనుచరులు వారి కుమారులు కూడ గలరు. వారందరు అలీయే మా ఖలీఫా అని ప్రకటించారు. అలా వారందరు అలీ రజి ఇంటికి చేరుకొని మేము మీ బైఅత్ చేస్తాము, ఎందుకనగా మీరే అందరి కన్న ఎక్కువ అర్హత గలవారు. కావున మీరు మీ చేతిని ముందుకు చాపండి, మేము బైఅత్ చేస్తాము అని విన్నవించు కొనిరి. అందుకు హజ్రత్ అలీ రజి ఇది మీ పని కాదు. ఇది బదర్ అనుచరుల పని. బదర్ అనుచరులు ఎవరినైతే ఎన్నుకుంటారో వారే ఖలీఫాగా కొనసాగుదురని అలీ రజి సమాధానమిచ్చారు. అప్పుడు బదర్ అనుచరులు హజ్రత్ అలీ రజి వద్దకు చేరుకోని ఖిలాఫత్‌కు మీకన్న ఎక్కువ అర్హత గలవారు మరొకరు ఉన్నారని మేము భావించడం లేదు. కావున మీరు మీ చేతిని ముందుకు చాపండి, మేము మీ బైఅత్ చేస్తామని విన్నవించుకున్నారు. అప్పుడు హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజి లు ఎక్కడున్నారని వారిని అలీ రజి ప్రశ్నించెను. ఫలితముగా మొట్ట మొదట హజ్రత్ తల్హా రజి వాక్కులను ఉచ్చరిస్తూ బైఅత్ చేశారు. కాని హజ్రత్ సఅద్ రజి మాత్రం అందరి కన్న ముందుగా చేతిపై బైఅత్ చేశారు. ఈ పరిస్థితిని చూసిన తరువాత హజ్రత్ అలీ రజి మస్జిద్‌కు చేరుకొని, మెంబర్‌పై నిలడిరి. అప్పుడు అందరికన్న ముందుగా హజ్రత్ తల్హా రజి మెంబర్ వద్దకు చేరుకొని బైఅత్ చేశారు. ఆ తరువాత హజ్రత్ జుబైర్ రజి, ఆ తరువాత ఇతర అనుచరులందరు హజ్రత్ అలీ రజి బైఅత్ చేశారు.

(ఉసదుత్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్, సంపుటి 4, పుట 107, జికర్ అలీ బిన్ అబి తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2003).

హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ ఆయిషా వంటివారు హజ్రత్ అలీ రజి బైఅత్ చేశారా? లేదా? అనే విషయాన్ని చర్చిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఇలా తెల్పినారు. ఈ విషయాన్ని వారు తమ ఉపన్యాసంలో తెల్పినారు. ఖ్వాజా కమాలొద్దీన్ గారి అభ్యంతరాలకు సమాధానాలు ఇస్తూ వారు ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. ఈ విషయం ప్రస్తావించడం కూడ చాలా ముఖ్యం. అందుకే నేను ఇక్కడ ప్రస్తావించుచున్నాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఇలా తెల్పినారు.

"తల్హా రజి మరియు జుబైర్ రజి మరియు హజ్రత్ ఆయిషాలు బైఅత్ చేయలేదని మీరు సమర్థించుకోకండి." అనగా ఖ్వాజా గారికి తెల్పుచున్నారు. వారు ఖిలాఫత్‌ను వ్యతిరేకించలేదు. " వారికి కేవలం హజ్రత్ ఉస్మాన్ రజి గారి హంతకుల విషయంలోనే పట్టుదల ఉండేది. మరల నేను మీకు తెల్పుచున్నాను. వారు హజ్రత్ అలీ రజి బైఅత్ చేయలేదని మీకు ఎవరైతే తెల్పినారో వారు అబద్దము తెల్పినారు. హజ్రత్ ఆయిషా రజి తమ పొరపాటును స్వీకరిస్తూ మదీనాకు వెళ్ళిపోయిరి. తల్హా రజి మరియు జుబైర్‌లు రజి బైఅత్ చేయకుండా మృతి చెందలేదు. ఈ క్రమంలోనే వారు కొన్ని హదీస్‌లను ఈ క్రింద పేర్కొన్నారు." ఖసాయిలే కుబ్రా యొక్క రెండవ భాగములో ఈ విధముగా గలదు. 'హాకిమ్ ఇలా తెల్పినాడు. అరబి భాగాన్ని వదిలి నేను కేవలం అనువాదంను మాత్రమే చదివి వినిపిస్తున్నాను.

"………హాకిమ్ ఇలా తెలిపెను. సోర్ బిన్ ముజ్జా నాకు ఇలా

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

తెల్పినాడు. నేను జమల్ యుద్ధము రోజున హజ్రత్ తల్హా రజి వద్ద ఉన్నాను. అప్పుడు వారు తుది శ్వాస విడుచు స్థితిలో గలరు. నీవు ఏ వర్గానికి చెందిన వాడవని తల్హా రజి నన్ను అడిగారు. అందుకు నేను హజ్రత్ అమీరుల్ మోమినీన్ అలీ రజి వర్గానికి చెందిన వాడనని సమాధానము నిచ్చాను. అప్పుడు వారు అలా అయినచో నీ చేతిని చాపుము, నేను నీ చేతిపై బైఅత్ చేస్తాను అని అన్నారు. అలా వారు నా చేతిపై బైఅత్ చేసినారు. ఆ తరువాత వారు తమ ప్రాణాలను విడిచారు. నేను హజ్రత్ అలీ రజి సన్నిధికి చేరుకొని జరిగిన దంతయు వారికి తెలిపాను. అప్పుడు వారు రజి ఈ విషయం విన్న తరువాత అల్లాహ్ అక్బర్, దేవుని సందేశహరుని వాక్కు ఎంతో గొప్పగా పూర్తి అయినది అని పలికారు. తల్హా రజి నా బైఅత్ చేయకుండా స్వర్గములోకి ప్రవేశించ కూడదని అల్లాహ్ కోరెను."

తల్హా రజి స్వర్గ శుభవార్త పొందిన పది మందిలో ఒకరు.

"....హజ్రత్ ఆయిషా రజి వద్ద ఒకసారి జమల్ యుద్ధమును గూర్చి ప్రస్తావించగా, వారిట్లనిరి. ప్రజలు జమల్ యుద్ధమును గూర్చి ఇంకా చర్చించు కొనుచున్నారా? అని ప్రశ్నించగా అక్కడ ఉన్నవారిలో ఒకరు అవును, ఆ యుద్ధమును గూర్చియే చర్చించు కుంటున్నారు అని సమాధానము నిచ్చెను. ఆయిషా రజి ఇట్లనిరి. బహుశా ఆ రోజు యుద్ధములో పాల్గొనకుండా ఉన్న వారి వలే నేను కూడ ఇంట్లోనే ఉన్నచో ఎంత బాగుండేది. నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా 10 మంది సంతానానికి తల్లిని కావాలనే కోరిక కంటే ఇంట్లో ఉంటే బాగుండునే అనే కోరికే ఎక్కువగా బాధిస్తుందని తెల్పిరి. పైగా వారిలో ప్రతి ఒక్కరు అబ్దుర్రహ్మాన్ బిన్ హారిస్ బిన్ షామ్ రజి వలే ఉన్నచో ఎంత బాగుండేది అని ఆవేదన చెందిరి. " తరువాత ప్రస్తావించు విషయమేమనగా, " ఆం హజ్రత్ సల్లలల్లాహు అలైహి వసల్లం స్వర్గపు శుభవార్తను ఇచ్చిన 10 మంది అనుచరులలో హజ్రత్ తల్హా రజి మరియు జుబైర్ రజి లు గలరు. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభవార్త నిశ్చయముగా పూర్తి చేయబడును. అంతేగాకా వారు యుద్ధములో పాల్గొన్నందుకు ప్రాయశ్చిత్తము కూడ చేసుకొనిరి.

(అల్ ఖౌలుల్ ఫసలి, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 2, పుట 318-319)

ఇందుకు కూడ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఆధారమును చూపెను.

హజ్రత్ ఉస్మాన్ రజి గారి అమరత్వం మరియు హజ్రత్ అలీ రజి బైఅత్, జమల్ యుద్ధమును గూర్చి వివరిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ ఇలా తెల్పినారు:

" హజ్రత్ ఉస్మాన్‌ను హత్య చేసిన హంతకులు నలువైపులకు పారిపోయారు. పైగా తమను తాము ఆరోపణల నుండి కాపాడుకొనుటకు ఇతరులపై ఆరోపణలు చేయడం ప్రారంభించారు. హజ్రత్ అలీ రజి ముసల్మానులతో బైఅత్ తీసుకున్నారనే విషయం వారికి తెలియగానే ముసల్మానులపై ఆరోపణలు చేయుటకు ఒక చక్కటి అవకాశం వారికి లభించింది. ఇది కూడ సత్యమే. హజ్రత్ ఉస్మాన్ రజి హంతకులు వారి రజి చుట్టు అనగా హజ్రత్ అలీ రజి చుట్టూ చేరుకోవడం ప్రారంభించారు. అందుకే వ్యతిరేకులకు, దాంభికులకు అలీ రజిపై ఆరోపణలు చేయుటకు చక్కటి అవకాశం లభించినది. ఈ క్రమంలోనే మక్కాకు వెళ్ళిన ఒక బృందం హజ్రత్ ఉస్మాన్ రజి హంతకులతో ప్రతీకారం తీర్చుకొనుటకు యుద్ధం ప్రకటించాలని హజ్రత్ ఆయిషా రజిగారిని సిద్ధం చేశారు. కావున వారు రజిఈ విషయంపై ప్రకటన చేశారు, పైగా అనుచరులను తమకు సహకరించగలరని పిలుపు నిచ్చారు. హజ్రత్ ఉస్మాన్ రజి హంతకులతో త్వరగా ప్రతీకారం తీర్చుకోవాలనే నిబంధనతో హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజిలు హజ్రత్ అలీ రజి బైఅత్ చేశారు. వారు త్వరగా అనగా వెంటనే అని భావించారు. కాని హజ్రత్ రజి అలీ మాత్రం వారి ఆలోచనలకు భిన్నముగా వ్యవహరించసాగిరి. అనగా ముందుగా రాష్ట్రలను ఏర్పాటు చేసి, వ్యవస్థను పటిష్టం చేయాలని. ఆ తరువాత హంతకులను శిక్షించాలని భావించారు. ఎందుకనగా ముందుగా ఇస్లాంను కాపాడు కోవాలని, తరువాతే హంతకులను శిక్షించడం ఉత్తమమని భావించారు. అదే విధముగా హత్య చేసిన వారిని గుర్తించుటలో కూడ కొంత మేరకు భిన్నభిప్రాయాలు గలవు. పైగా కొందరు ముందుగానే అమాయకత్వంను ప్రదర్శిస్తూ హజ్రత్ అలీ రజి సన్నిధిలో చేరుకొని, ముసల్మానులలో భేదాభిప్రాయాలు ఏర్పడుచున్నాయని బాధ పడినట్లు నటించసాగారు. ఫలితముగా హజ్రత్ అలీ రజికి ఈ అల్లరులకు కారకులైన వీరిపైనే ఏ మాత్రం అనుమానం కలుగలేదు. కాని ఇతరులు మాత్రం వారిని అనుమానించే వారు. ఈ భేదాభిప్రాయాల వలన బహుశా హజ్రత్ అలీ రజి తమ వాగ్దానంను మర్చిపోయారని తల్హా రజి మరియు జుబైర్ రజిలు భావించారు. ఎందుకనగా వారు ఒక నిబంధనపై బైఅత్ చేశారు. కాని వారి దృష్టిలో ఆ నిబంధనను హజ్రత్ అలీ రజి పూర్తి చేయలేదు. అందుకోసమే వారు ధర్మ శాస్త్ర ప్రకారముగా తమను తాము బైఅత్ నుండి బయటికి వచ్చిన వారిగా భావించుకొనిరి. హజ్రత్ ఆయిషా రజి గారి ప్రకటన వారికి తెలియగానే వారు కూడ వెళ్ళి వారి వర్గములో అనగా హజ్రత్ ఆయిషా గారి వర్గములో కలసిపోయారు. అనగా వారందరు హజ్రత్ ఆయిషా రజితో కలసి బస్రా వైపు బయలు దేరినారు. బస్రా గవర్నర్ ముసల్మానులను వారి వర్గములో చేరకుండా నిలువరించారు. కాని తల్హా రజి మరియు జుబైర్ రజిలు ఒక నిబంధన మేరకు హజ్రత్ అలీ రజి బైఅత్ చేశారనే విషయం తెలియగానే ముసల్మానులలో అనేకులు వారి వర్గములో కలిసిపోయారు. హజ్రత్ అలీ రజికి ఈ సైన్యంను గూర్చి సమాచారం అందగా, వారు కూడ ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బస్రా వైపు బయలు దేరారు. బస్రా చేరుకున్న తరువాత వారు ఒక వ్యక్తిని హజ్రత్ ఆయిషా రజి మరియు తల్హా రజి, జుబైర్ రజి ల వద్దకు పంపారు. ఆ వ్యక్తి ముందుగా హజ్రత్ ఆయిషా రజి సన్నిధికి చేరుకొని మీ ఉద్దేశము ఏమిటి? అని అడిగి తెలుసుకొనెను. అందుకు వారు రజి మేము కేవలం సంస్కరణనే కోరుకుంటున్నామని సమాధానము నిచ్చారు. ఆ తరువాత ఆ వ్యక్తి తల్హా రజి మరియు జుబైర్ రజిలను పిలిపించి మీరు ఇందుకోసమే యుద్ధము చేయుటకు సిద్ధముగా ఉన్నారా? అని వారి ఉద్దేశములను కూడ అడిగి తెలుసుకొనెను. అందుకు వారు అవునని సమాధానమిచ్చారు. అప్పుడు ఆ వ్యక్తి మరల వారితో ఇలా అన్నారు. ఒకవేళ మీరు సంస్కరణనే

ప్రో॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ఇమామ్ వాఖ్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

కోరుకున్నచో అందుకు మీరు ఎంచుకున్నటు వంటి ఈ విధానము సరైనది కాదు. ఈ విధానము వలన పెద్ద విపత్తు ఎదురు కావచ్చును. ప్రస్తుతం దేశ పరిస్థితులు సరిగా లేవు. ఒకవేళ మీరు ఒక వ్యక్తిని హతమార్చినచో అతని ప్రతీకారం తీర్చుకొనుటకు వేలాది మంది ముందుకు రావచ్చును. వారు ఎదురించుటకు ముందుకు వచ్చెదరు. ఈ క్రమంలో వారికి చాలా మంది సహకరించుటకు అవకాశం ఏర్పడును. కావున ముందుగా దేశ ప్రజలను ఐక్యత అనే త్రాడులో బంధించి, ఆ తరువాత దుష్టులను శిక్షించడడం సంస్కరణ అనబడుతుంది. అలా కాకుండా ఆశాంతియుత వాతవరణంలో కొందరిని శిక్షించడం అనేది దేశంలోనే అల్లరులకు మూలకారణమగును. కావున ముందుగా వ్యవస్థను పటిష్టం చేసిన తరువాత దుష్టులను శిక్షించవచ్చును అని వారికి నచ్చజెప్పారు. ఈ విషయాలను శ్రద్ధతో విన్న తరువాత తల్హా రజి మరియు జుబైర్ రజిలు ఒకవేళ హజ్రత్ అలీ రజిఉద్దేశము ఇలాగే ఉన్నచో వారిని ఆహ్వానించండి మేము వారితో కలసిపోతామని సమాధానము ఇచ్చారు. అందుకు ఆ వ్యక్తి హజ్రత్ అలీ రజికి సమాచారంను అందించెను. ఇరుపక్షాల ప్రతినిధులు ఒకరినొకరు కలుసుకున్నారు. ఆపై యుద్ధం చేయడం సమంజసం కాదని, కేవలం సంస్కరణ చర్యలే చేపట్టవలెనని తీర్మాణించుకున్నారు.

ఈ వార్త సబాయిాలకు (అనగా అబ్దుల్లాహ్ బిన్ సబా మరియు హజ్రత్ ఉస్మాన్ రజి హంతకులకు) తెలియగానే వారిలో ఆందోళన కలుగ సాగింది. రహస్యముగా వారి బృంద సభ్యులు ఒకచోట సమావేశ మవుటకు ఏకమయ్యారు. వారు సమావేశమయ్యాక ముసల్మానులు పరస్పరం ఒప్పందం చేసుకున్నచో అది తమకు చాలా పెద్ద నష్టమును కల్గించునని భావించారు. ఎందుకనగా ముసల్మానులు పరస్పరం యుద్ధాలు చేసుకున్నంత కాలమే తాము మరియు హజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చిన వారు క్షేమముగా ఉండగలరని, ఒకవేళ సంధి కుదిరినచో తమకు ఎక్కడ స్థావరం దొరకదని, అందుకే ఎట్టి పరిస్థితులలో సంధి కుదరకుండా చూడాలని తీర్మాణించుకున్నారు. ఇంతలోనే హజ్రత్ అలీ రజి కూడ అక్కడికి చేరుకున్నారు. వారు చేరుకున్న రెండవ రోజు వారు జుబైర్ రజితో భేటి అయ్యారు. భేటి సమయంలో హజ్రత్ అలీ రజి వారిని "మీరు నాతో పోరాడుటకు ఒక సైన్యాన్ని సిద్ధము చేసుకున్నారు కాని, అల్లాహ్ తాలాకు సమాధానము నిచ్చుటకు ఏదైన కారణమును కూడ ఆలోచించి పెట్టుకున్నారా?లేదా?, ఎందుకు మీరు మీ చేతులారా ఇస్లాంను నాశనం చేయాలని చూస్తున్నారు?. దీనిని ప్రాణాలను అర్పించి కాపాడుకోవడం జరిగింది. నేను మీ సోదరుడి లాంటి వాడిని కాదా?, గతంలో ఒకరి రక్తం మరొకరిపై హరామ్‌గా భావించేవారు. మరి ఇప్పుడు మాత్రం ఎందుకు హలాల్‌గా భావిస్తున్నారు?. ఒకవేళ ఏదైన నూతన ఆదేశం అవతరించినచో ఒప్పుకునే వారము. కాని ఎలాంటి నూతన ఆదేశాలు అవతరించనప్పుడు మరి ఈ పోరాటాలు ఎందుకు? అని ప్రశ్నించెను." అప్పుడు హజ్రత్ తల్హా రజి ఆ సమయంలో హజ్రత్ జుబైర్ రజితోనే ఉన్నారు. హజ్రత్ జుబైర్‌తో ఉన్నటు వంటి హజ్రత్ తల్హా రజియల్లాహు అన్‌హు "మీరు హజ్రత్ ఉస్మాన్ హంతకులపై ప్రజలను రెచ్చగొట్టారు" అని సమాధానమిచ్చెను. అందుకు హజ్రత్ అలీ రజి హజ్రత్ ఉస్మాన్ రజి హత్యలో పాల్గొన్న వారిని నేను శపిస్తున్నాను అని పలికిరి. ఆ తరువాత మరల హజ్రత్ అలీ రజి హజ్రత్ జుబైర్ రజిను " దేవుని ప్రమాణం! నీవు అలీతో యుద్ధం చేయుదువు, నీవు దౌర్జన్యులలో పరిగణింపబడుదువు అని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విషయం నీకు గుర్తుకు లేదా? అని ప్రశ్నించెను. ఇది విని హజ్రత్ జుబైర్ రజి తన సైన్యం వైపు తిరిగి వెళ్ళిపోయెను. ఆపై హజ్రత్ అలీ రజితో ఎన్నడు యుద్ధం చేయనని ఒట్టు వేసుకున్నారు. పైగా తాను పొరపాటు పడ్డానని అంగీకరించారు. ఈ విషయం సైన్యంలో వ్యాపించగా ఇక యుద్ధము జరుగదని, సంధి కుదురుతుందని అందరు ఊపిరి పీల్చుకున్నారు. కాని దుష్టులు చాలా భయపడిపోయారు. వారు ఆ సంధిని అడ్డుకోవడం కోసం ఆ రోజు రాత్రి ఒక ఉపాయాన్ని రచించారు. ఫలితముగా హజ్రత్ అలీ రజి సైన్యంలో ఉన్న దుష్టులు హజ్రత్ ఆయిషా రజి మరియు హజ్రత్ తల్హా రజి, జుబైర్ రజిలు ఉన్నటువంటి సైన్యంపై రాత్రి వేళ దాడిచేసి ముసల్మానులను హతమార్చారు. వారి సైన్యంలో ఉన్న దుష్టులు హజ్రత్ అలీరజి సైన్యంపై దాడి చేసి ముసల్మానులను హతమార్చారు. ఫలితముగా అల్లరులు పుట్టాయి. ప్రతి వర్గము వారు రెండవ వర్గము వారిని మోసం చేశారని భావించారు. వాస్తవానికి ఇది కేవలం సబాయిాల పన్నాగం మాత్రమే. యుద్ధం ప్రారంభము కాగానే బహుశా హజ్రత్ ఆయిషా రజి ద్వారా ఈ అల్లర్లను అల్లాహ్ తాలా దూరం చేయవచ్చునని భావించి హజ్రత్ అలీ రజి ఎవరైన వెళ్ళి హజ్రత్ ఆయిషా రజి గారికి సమాచారంను అందించమని గట్టిగా అరిచారు. ఫలితముగా హజ్రత్ ఆయిషా రజి ఒంటెను సైన్యము ముందుకు తీసుకరాగా, పరిస్థితులు ఇంకా భయంకరముగా మారిపోయాయి. ఇలా జరిగినచో తమ ప్రయత్నాలన్ని వృధా అవుతాయని భావించిన దుష్టులు హజ్రత్ ఆయిషా రజి గారి ఒంటేపై బాణాలను విసరడం ప్రారంభించారు. అందుకు హజ్రత్ ఆయిషా రజి ఓ ప్రజలారా యుద్ధాన్ని వదిలివేయుము!. దేవునికి, ప్రళయ దినమున ఇవ్వవలసిన లెక్కలకు భయపడుము అని గట్టి గట్టిగా పిలుపునిచ్చారు. అయినా కూడ దుష్టులు తమ దుశ్చర్యలను ఆపలేదు. నిర్విర్యామముగా వారి ఒంటెపై బాణాలు విసురుతూనే ఉన్నారు. బస్రా వాసులు హజ్రత్ ఆయిషా రజి గారి సైన్యంలో ఉన్నందున వారు వెంటనే హజ్రత్ ఆయిషా రజి గారి చుట్టు ప్రక్కల ఏకమయ్యారు. ఉమ్ముల్ మోమినీన్ పిలుపును పట్టించుకోక పోవడం వలన వారు చాలా కోపోద్రికులై తమ ఖడ్గాలను చేత పట్టుకొని ఎదురుగా ఉన్నటు వంటి సైన్యంపై దాడి చేశారు. ఇప్పుడు యుద్ధమంతయు హజ్రత్ ఆయిషా రజి గారి ఒంటేను కేంద్రముగా చేసుకొని సాగుచున్నది. అనుచరులు గొప్పగొప్ప వీరులందరు ఆ ఒంటె చుట్టు ఏకమయ్యారు. ఒకరి తరువాత ఒకరు వీరమరణం పొందుతూనే పోయారు కాని ఆ ఒంటెను కాపాడుటలో ఎవరు కూడ వెనుకడుగు వేయలేదు. హజ్రత్ జుబైర్ రజి యుద్ధంలోనే పాల్గొనలేదు. వారు వేరొక చోటుకు వెళ్ళిపోయారు. కాని ఒక దౌర్భాగ్యుడు వారిని వెంబడించి వారు నమాజ్ సల్పుచుండగా వారిని హతమార్చెను. హజ్రత్ తల్హా రజి యుద్ధ మైదానంలో దుష్టుల చేతిలో వీరమరణం పొందినారు. మరోవైపు యుద్ధం తీవ్రరూపమును దాల్చుతుండగా కొందరు హజ్రత్ ఆయిషా రజిను యుద్ధ మైదానం నుండి ప్రక్కకు తీసుకవెళ్ళనంత వరకు ఈ యుద్ధం ఆగదని

**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

భావించి వారి ఒంటె కాళ్ళను నరికి వేశారు. పల్లకిని నేలపై దించారు. అప్పుడు యుద్ధం ఆగిపోయింది. ఈ దృశ్యాన్ని చూసి హ్రజ్రత్ అలీ రజి ముఖము ఆవేదనతో చాలా కోపగ్రస్తులయ్యారు. కాని జరిగిన దానికి ఎవరు ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. యుద్ధం ముగిసిన తరువాత మృతులలో హ్రజ్రత్ తల్హా రజి మృతదేహంను చూసి హ్రజ్రత్ అలీ చాలా బాధపడ్డారు.

ఈ ఘటనలన్నింటని పరిశీలించినచో ఇందులో అనుచరుల తప్పిదమేమి లేదని, ఇదంతయు ఉస్మాన్ రజిను హత్యచేసిన దుర్మార్గుల పనేనని తెలిపోయింది. పైగా హ్రజ్రత్ తల్హా రజి మరియు హ్రజ్రత్ జుబైర్ రజిలు హ్రజ్రత్ అలీ రజిబైఅత్‌లోనే మృతి చెందారని కూడ అర్థమవుతుంది. ఎందుకనగా, వారు తమ ఆలోచనలను వీడినారు. పైగా హ్రజ్రత్ అలీ రజికి సహకరించుటకు ముందుకు వచ్చారు. కాని కొంత మంది దుష్టుల చేతిలో మరణించారు. అందుకని హ్రజ్రత్ అలీ రజివారిని హతమార్చిన వారిని శపించెను. ”

(అన్వారే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 3, పుట 198-201)

జమల్ యుద్ధమును మరియు హ్రజ్రత్ తల్హా రజిగారి అమరత్వంను గూర్చి తెల్పుచూ హ్రజ్రత్ ముస్లేహ్ మౌవూద్ గారు మరొక చోట ఈ విధముగా తెల్పినారు: ప్రవక్తలు ప్రపంచములో అవతరించిన సమయంలో ఎవరైతే వారిని ముందుగా విశ్వసించెదరో వారే గొప్పవారిగా భావించ బడుతారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత హ్రజ్రత్ అబూబకర్ రజి, హ్రజ్రత్ ఉమర్ రజి, హ్రజ్రత్ ఉస్మాన్ రజి , హ్రజ్రత్ అలీ రజి, హ్రజ్రత్ తల్హా రజి, హ్రజ్రత్ జుబైర్ రజి, హ్రజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హ్రజ్రత్ సఅద్ రజి, హ్రజ్రత్ సయీద్ రజిలు గొప్పవారిగా భావించబడేవారనే విషయం ముసల్మాను లందరికి తెలుసు. వారికి సిరి సంపదలు ఉన్నందుకు వారు గొప్ప వారిగా భావించబడేవారు కాదు. వారు ఇస్లాం ధర్మ స్థాపన కోసం ఇతరుల కంటే ఎక్కువ బాధలను భరించారు. అందుకే గొప్ప వారిగా పరిగణించ బడేవారు. హ్రజ్రత్ తల్హా రజి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ చాలా కాలం వరకు జీవించారు. హ్రజ్రత్ ఉస్మాన్ రజి అమరుడైన తరువాత ముసల్మానులలో విభేదాలు ప్రారంభమయ్యాయి. హ్రజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చిన వారితో ప్రతీకారం తీర్చుకోవాలని ఏర్పడిన ఒక వర్గానికి నాయకులుగా హ్రజ్రత్ తల్హా రజి, హ్రజ్రత్ జుబైర్ రజిమరియు హ్రజ్రత్ ఆయిషా రజిలు వ్యవహరించారు. కాని మరొక వర్గము మాత్రం ముసల్మానులలో భేదా భిప్రాయాలు ఏర్పాడ్డాయి. ఇలా జరిగినచో కేవలం ప్రజలు ఒకరినొకరు హతమార్చుకోవడం తప్ప మరేమి ప్రయోజనం చేకూరదని భావించి, ముసల్మానులందరిని ఏకం చేసి ఇస్లాం వైభవాన్ని , ఘనతను మరల పునప్రతిష్టించాలని, ఆ తరువాత హంతుకులను శిక్షించ వచ్చునని భావించింది. అట్టి వర్గానికి హ్రజ్రత్ అలీ రజి నాయకత్వం వహించారు. చివరికి హ్రజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చిన వారికి హ్రజ్రత్ అలీ రజి ఆశ్రయం కల్పిస్తున్నాడని హ్రజ్రత్ తల్హా రజి, హ్రజ్రత్ జుబైర్ రజి, హ్రజ్రత్ ఆయిషా రజిలు ఆరోపణలు చేయు స్థాయికి ఈ విభేదాలు చేరుకున్నాయి. మరోవైపు వారికి కేవలం వారి స్వప్రయోజనాలే ముఖ్యం గాని, ఇస్లాం భవిష్యత్తును వారు పట్టించుకోవడం లేదని హ్రజ్రత్ అలీ రజి ఆరోపణలు చేయసాగెను. మొత్తానికి ఈ విభేదాలన్ని తార స్థాయికి చేరాయి. ఫలితముగా ఇరువర్గీయులు పరస్పరం యుద్ధం చేసుకొను స్థితికి చేరుకున్నారు. అట్టి యుద్ధంలో హ్రజ్రత్ ఆయిషా రజి సైన్యానికి నాయకత్వం వహించారు.

హ్రజ్రత్ తల్హా రజి మరియు హ్రజ్రత్ జుబైర్ రజిలు కూడ ఆ యుద్ధములో పాల్గొన్నారు. నేను ముందుగా తెల్పినట్లుగా వారు ప్రారంభములో వ్యతిరేక వర్గంలో పాల్గొన్నారు. కాని తరువాత హ్రజ్రత్ అలీ రజి నచ్చజెప్పడం వలన వారు ఆ వర్గం నుండి విడిపోయారు. ఫలితముగా రెండవ వర్గం వారు సంధి చేసుకొనుటకు సిద్ధపడ్డారు, కాని వ్యతిరేకులు, దాంభికులు, దుష్టులు మరల అలజడులు సృష్టించడం వలన ఈ రెండు వర్గాల మధ్య యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో ఒక అనుచరుడు హ్రజ్రత్ తల్హా రజి వద్దకు వచ్చి “ఫలాన సమయంలో నేను నివ్వు ఇద్దరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశంలో కూర్చొని ఉన్నాము. అప్పుడు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నీతో తల్హా ఒక సమయంలో నీవు ఒక సైన్యంలో మరియు అలీ మరొక సైన్యంలో ఉందురు, అలీ రజి న్యాయముపై ఉండును. కాని నీవు పొరబడుతావు” అని తెల్పిన విషయంను గుర్తు చేసెను. ఈ విషయం వినగానే హ్రజ్రత్ తల్హా రజికు జ్ఞానోదయం కల్గింది. అందుకు వారు “ నిజమే, నాకు ఆ విషయం గుర్తుకు వచ్చింది” అని తెలిపి ఆ సమయంలోనే సైన్యం నుండి విడిపోయారు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వాక్కును పూర్తి చేయడం కోసం యుద్ధంను విడిచిపెట్టి వెళ్ళుచుండగా, హ్రజ్రత్ అలీ రజి సైన్యంలో ఉన్నటువంటి ఒక దౌర్భాగ్యుడు వారిని వెంబడించి చురకత్తితో హతమార్చెను. ఫలితముగా వారు అక్కడే అమరులైనారు. ఆ సమయంలో హ్రజ్రత్ అలీ రజి తమ దేరాలోనే ఉన్నారు. తల్హా రజిను హతమార్చిన ఆ దౌర్భాగ్యుడు బహుశా తనకు బహుమానం లభిస్తుందని భావించి పరుగెత్తుకుంటూ వచ్చి, హ్రజ్రత్ అలీ రజితో ఓ అమీరుల్ మోమినీన్ ! నేను మీ శత్రువు హతమైన విషయాన్ని మీకు అందిస్తున్నాను అని తెలిపెను. అందుకు హ్రజ్రత్ అలీ రజినా శత్రువు ఎవరు? అని ప్రశ్నించగా. అతడు అమీరుల్ మోమినీన్! నేను తల్హా రజిను హతమార్చాను అని తెలిపెను. అందుకు హ్రజ్రత్ అలీ రజి ఓరి దౌర్భాగ్యుడా ! నీవు నరకంలో పడవేయ బడుదువనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభవార్తను నేను కూడ నీకు అందిస్తున్నాను అని తెల్పిరి. ఎందుకనగా ఒకసారి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఓ తల్హా!


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు “నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను” అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసిక్త గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

నీవు ఒకసారి న్యాయము మరియు ధర్మము కొరకు అవమానమును భరించెదవు. నిన్ను ఒక వ్యక్తి హతమార్చును, కాని అల్లాహ్ అతనిని నరకంలో వేయును అని తెలిపెను. ఆ సమయంలో తల్హా రజి అక్కడే ఉన్నారు, నేను కూడ అక్కడే ఉన్నాను.

ఈ యుద్ధములో హజ్రత్ అలీ రజి, హజ్రత్ తల్హా రజి మరియు జుబైర్ రజిలు సైన్యాన్ని క్రమబద్దీకరిస్తున్నప్పుడు ఒకరు మరొకరికి ఎదురు పడ్డారు. ఆ సమయంలో హజ్రత్ తల్హా రజి తనవైపు నుండి యుద్ధ కారణాలను వినిపించసాగెను. ఇది ఒక అనుచరుడు తల్హా రజికు ఒక హదీస్‌ను గుర్తు చేసినప్పుడు వారు యుద్ధంను వీడి వెళ్ళిపోవుటకు ముందు జరిగిన ఘటన. వారు కారణాలను తెల్పసాగిరి. ఆ సమయంలో హజ్రత్ అలీ రజి సైన్యంలో నుండి ఒకరు ఓ మొండి చేయివాడా! నోరు మూసుకో! అని అరిచెను. హజ్రత్ తల్హా రజి గారి ఒక చేయి పూర్తిగా పని చేయకుండా పోయింది. ఎప్పుడైతే ఒక వ్యక్తి వారిని ఓ మొండి చేయివాడా! నోరు మూసుకో అని అన్నాడో, అప్పుడే హజ్రత్ తల్హా రజి అతనితో నన్ను ఓ మొండి చేయివాడా! నోరు మూసుకో అంటావా!, నేను ఎందుకు మొండి చేయివాడిని అయ్యానో అసలు నీకు తెలుసునా? అని ప్రశ్నించి, ఉహద్ యుద్ధంలో ముసల్మానులు వెనుకడగు వేసిన సమయంలో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కేవలం 12 మంది అనుచరులము మాత్రమే ఉన్నాము. 3వేల మందితో కూడిన శత్రుసైన్యం మమ్ములను చుట్టు ముట్టింది. ఒకవేళ హుజూర్ (స) మరణించినచో తమకు ఏ సమస్య ఉండదని భావించిన శత్రువులు నలువైపుల నుండి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంపై వరుసగా బాణాలు విసరడం ప్రారంభించారు. ఆ సమయంలో ప్రతి శత్రుసైనికుడు తన విల్లుతో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖముపై బాణాలు విసరసాగారు. అప్పుడు నేను నా చేతిని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముఖమునకు అడ్డుగా పెట్టాను. అలా శత్రువుల ప్రతి బాణాన్ని ఈ చేతితోనే అడ్డుకున్నాను. అందుకే నా చేయి పనికి రాకుండా పోయింది. నేను మొండి చేయి వాడినైయ్యాను. అయినా కూడ నేను నా చేతిని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముఖము ముందు నుండి ప్రక్కకు జరుపలేదు అని వివరించెను. (సేకరణ: ........ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 21, పుట 149-151)

జమల్ యుద్ధమును గూర్చి మరొక చోట హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ హజ్రత్ తల్హా రజిను గూర్చి ఇలా తెల్పినారు. ఎవరో ఒకరు ఆ మొండి చేయి గలవారు మృతి చెందెనని అనగా, మరొక అనుచరుడు ఆ మాటను విని ఓరి దుర్మార్గుడా! వారు ఎందుకు మొండి చేయివారైనారో నీకు తెలుసా? అని ప్రశ్నించి, ఉహద్ యుద్ధంలో ఒక పొరపాటు వలన అనుచరుల సైన్యం మైదానం నుండి వెనుకకు జరిగినప్పుడు, రసూలే కరీం వద్ద కేవలం కొంత మంది అనుచరులే ఉన్నారని తెలుసుకున్న శత్రువులు, సుమారుగా 3వేల మందితో కూడిన సైన్యంతో హుజూర్ ను మరియు కొంత మంది అనుచరులను చుట్టు ముట్టింది. ఆపై రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముఖమును బాణాలతో చిల్లులు చిల్లులు చేయాలని భావించి వందల మంది విల్లుకారులు తమ విల్లులను ఎక్కుపెట్టి హుజూర్ గారి ముఖమునకు గురిపెట్టారు. ఆ సమయంలో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన ముఖమును కాపాడటం కోసం తమను తాము అర్పించుకున్న వ్యక్తియే ఈ తల్హా రజి. తల్హా రజి తన చేతిని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముఖమునకు అడ్డుగా పెట్టారు. ఫలితముగా ప్రతి బాణము హుజూర్ గారి ముఖమునకు బదులు తల్హా రజి చేతికి గ్రుచుకునేది. అలా బాణాలు గ్రుచ్చుకుంటూ పోయాయి. ఫలితముగా వారి చేయి గాయాలతో నిండి పోయింది. ఆ చేయి అలా పనికి రాకుండా పోయింది అని తెలిపెను. ఆపై నీవు ఎవరినైతే మొండి చేయివాడా! అని అన్నావో, ఆ చేయి ఎంతో శుభప్రదమైన అనుగ్రహం. అలాంటి అనుగ్రహ అవకాశం కొరకు మేము ఎదురుచూసే వారమని తెలిపెను. (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 26, పుట 386, జుమా ప్రసంగం, సెప్టెంబర్ 28, 1945)

రబీఅ బిన్ హరామ్ ఇలా ఉల్లేఖించారు. నేను హజ్రత్ అలీ వద్ద కూర్చొని ఉండగానే ఇమ్రాన్ బిన్ తల్హా గారు వచ్చారు. వారు హజ్రత్ అలీకి సలాంలు తెలిపారు. అందుకు హజ్రత్ అలీ, స్వాగతం ఇమ్రాన్ బిన్ తల్హా స్వాగతం అని పలికారు. ఇమ్రాన్ బిన్ తల్హా గారు ఓ అమీరుల్ మోమినీన్! మీరు నాకు స్వాగతం పలుకుతున్నారు, కాని మీరు నా తండ్రిని హతమార్చారు. ఆపై ఆ నగదును తీసుకున్నారు కదా అని విన్నవించుకోగా, హజ్రత్ అలీ " నీ ధనము బైతుల్ మాల్‌లో వేరుగా దాచబడింది. ఉదయం వచ్చి దానిని తీసుకొనుము" అని సమాధాన మిచ్చారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అలీ ఇలా సమాధానము నిచ్చారు. ప్రజలు ఆ నగదును తీసుకోకూడదని నేనే ఆ నగదును తీసి దాచి పెట్టాను. ఇక నేను నీ తండ్రిని హతమార్చినాని నీవు చేసిన ఆరోపణకు సమాధానమేమనగా, నేను నీ తండ్రి అల్లాహ్ తాలా తెల్పినట్లుగా **వ నజఅనా మా ఫి సుదూరిహిం మిన్ ఘిల్లి ఇఖ్వానా అలా సురురున్ ముతఖాబిలీన్** (అల్ హజర్: 48) అనగా "మేము వారి హృదయాలలో ఉన్నటు వంటి అసూయను దూరం చేయుదుము. వారు సోదరులుగా సింహాసనాలపై ఎదురెదురుగా కూర్చుందురు" కు చెందిన వారిలో చేర్చబడుతామని ఆశిస్తున్నాను అని తెల్పిరి. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 169, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1990).

ముహమ్మద్ అన్సారి వారి తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు. జమల్ యుద్ధము రోజున ఒక వ్యక్తి హజ్రత్


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**


**వ్యాస రచన పోటీ ఫలితాలు:**

భారతదేశంలో ఉన్నటు వంటి అహ్మదియ్య విద్యార్థిని విద్యార్థులు, పురుషులు, మహిళలలో రచన సామర్థ్యాన్ని పెంపొందించుటకు ప్రతి సంవత్సరం నజారత్ తాలీమ్ ఖాదియాన్ వారు వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నారు. కావున 2019-2020 వ సంవత్సరానికి గాను "హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి మార్గదర్శకాల వెలుగులో ఉత్సాహ భరిత ధార్మిక ప్రచారకుల బాధ్యతలు, విధులు" అనే అంశంను నిర్ణయించడం జరిగింది. ఈ వ్యాస రచన పోటిలో ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాలను కైవసం చేసుకున్న వారి వివరాలు ఈ విధముగా గలవు.

ప్రథమ బహుమతి: గౌ॥ సర్వత్ నూర్ సయీద్ గారు. ఖాదియాన్.
ద్వితియ బహుమతి: గౌ॥ నజ్వా తారీఖ్ గారు. ఖాదియాన్.
తృతియ బహుమతి: గౌ॥ ఫజాలా కౌకబ్ గారు. ఖాదియాన్.
ప్రత్యేక బహుమతి: గౌ॥ ఆయిషా సలీం గారు. పాలాకాడ్, కెరళ.

(నాజిర్ తాలీమ్, సదర్ అంజుమన్ అహ్మదియ్య, ఖాదియాన్.)

అలీ వద్దకు వచ్చి, తల్హాను హతమార్చిన హంతకుడు లోనికి వచ్చుటకు అనుమతించగలరని కోరుకొనిరి. కథకుడు ఇలా తెలిపెను. ఆ హంతకుడికి నరకపు వార్తను వినిపించుము అని హజ్రత్ అలీ సమాధానము ఇవ్వగా నేను విన్నాను. హజ్రత్ తల్హా అమరుడైనప్పుడు, హజ్రత్ అలీ వారిని మృతులలో చూసినప్పుడు తమ ముఖముతో హజ్రత్ తల్హాగారి ముఖముపై ఉన్నటు వంటి మట్టిని తూడ్చారు. ఆపై ఇట్లనిరి. ఓ అబూ ముహమ్మద్! ఆకాశ నక్షత్రాల క్రింద నిన్ను ఇలా మట్టిలో పడి ఉండడాన్ని నేను చూడలేక పోవుచున్నాను. మరల ఇట్లనిరి. అల్లాహ్ సన్నిధిలో నేను నా బాధను, లోపాలను గూర్చి ఫిర్యాదు చేసుకుంటాను. హజ్రత్ అలీ ఇలా అన్నారు. నేను దేవుని ఆస్థానంలో నా లోపాలను, బాధలను విన్నవించు కుంటాను. ఆ తరువాత హజ్రత్ తల్హాను కరుణించాలని దుఆ చేశారు. ఆపై నేను 20 సంవత్సరాల క్రితమే మృతి చెందినచో ఎంత బాగుండేది! అని వాపోయారు. హజ్రత్ అలీ మరియు వారి అనుచరులు చాలా రోదించారు. హజ్రత్ అలీ ఒకసారి ఒక వ్యక్తి ఈ పంక్తిని చదువుచుండగా విని.

ఫత కానా యదీనియిల్ ఘనా మిన్ సద్‌య
ఇజా మాహు ఇస్తఘనా వ యఅబుదల్ ఫిఖ్ర

అనగా అతడు సంపదలు, సౌఖ్యాలు గల స్థితిలో తన మిత్రులతో కలసి మెలసి ఉన్నటు వంటి నవయువకుడు. కాని నిస్సహాయ స్థితిలో వారి నుండి దూరంగా ఉండేవాడు.

ఈ పంక్తిని విని హజ్రత్ అలీ, ఈ పంక్తి అబూ ముహమ్మద్ తల్హా బిన్ అబైదుల్లాహ్‌కు వర్తిస్తుందని తెల్పిరి. అల్లాహ్ వారిని కరణించుగాకా! ఇక్కడితో వారి ప్రస్తావన ముగిసింది.

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ఉపదేశాన్ని మీకు చదువి వినిపించెదను. ఒక సమయంలో వారు ముఫ్తిగారితో ఇలా అన్నారు.

గృహాలను కాంతివంతముగా అలంకరించు కొనుము. ప్లేగ్ వ్యాధి వ్యాపిస్తున్న సమయంలో తెల్పిన విషయమిది. గృహాలను శుభ్రముగా ఉంచుకోగలరు, దుస్తువులను కూడ శుభ్రముగా ఉంచు కోగలరు. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. నేటి రోజులు చాలా భయంకరముగా ఉన్నవి. గాలి కూడ విషపూరితముగా మారింది. కావున శుభ్రతను పాటించుట కూడ సున్నత్ అనబడుతుంది. పవిత్ర ఖుర్‌ఆన్‌లో వ సియాబక ఫతహిర్ వ ర్రుజ్‌జ ఫఅజుర్ అని పేర్కొనడం జరిగింది.

మరొక సందర్భములో ఈ విధముగా తెలిపారు: ఎవరి నగరాలలో, ఎవరి గ్రామాలలో ప్లేగ్ వ్యాధి విపరీతంగా విస్తరిస్తున్నదో వారు తమ ప్రాంతాలను వీడి ఇతర ప్రాంతాలకు వెళ్ళకూడదు. తమ గృహాలను శుభ్రముగా ఉంచుకోండి. వాటిని వేడిగా ఉంచండి. ముందు జాగ్రత చర్యలను తప్పకుండా పాటించవలెను. అన్నింటిని మించి నిజమైన ప్రాయశ్చిత్తం చేసుకోవలెను. స్వశ్ఛమైన మార్పుతో దేవునితో సంధి కుదుర్చుకోవలెను. రాత్రివేళలో మేల్కొని తహాజ్జుద్‌లో దుఆలు చేయవలెను.

మరల వారిట్లనిరి. మీరు స్వశ్ఛమైన మార్పును అలవర్చుకున్నప్పుడే అది మిమ్ములను దేవుని శిక్ష నుండి కాపాడుతుంది.

అల్లాహ్ తాలా అహ్మదీయులందరికి ఈ రోజులలో అధికముగా దుఆలు చేయు భాగ్యమును కల్పించుగాకా! ప్రభుత్వ సూచనలను పాటిస్తూ, తమ గృహాలను శుభ్రముగా ఉంచుకొందురు గాకా! ఇండ్లను కడుక్కొవాలి. డెటాయిల్ వంటి వాటిని ఇంట్లో చల్లుకోవాలి. అల్లాహ్ తాలా అందరిని కరుణించుగాకా! అనుగ్రహించుగాకా! మొత్తానికి ఈ రోజులలో ప్రత్యేక శ్రద్దతో దుఆలు చేయవలెను. అల్లాహ్ తాలా అందరికి ఇందుకు అవకాశం కల్పించుగాకా!.

**శుభప్రదమైన 30 రోజుల చాలెంజ్!**

రమజానుల్ ముబారక్ అనగా ఆధ్యాత్మిక వసంత ఋతువు.
నిష్టాపరుడిగా మారుటకు అమోఘమైన చిట్కా.
దేవుని సామీప్యతను పొందుటకు మరియు అతనితో అనుబంధమును పటిష్టము చేసుకొనుటకు సువర్ణ అవకాశం.
ఫిదియా మరియు ఫిత్రాన, జకాత్‌ల వైపు ప్రత్యేక శ్రద్ధ.

ఉపవాస ఉద్దేశాలు:

1) మనస్సును పవిత్రముగా చేసుకోవడం లేదా మనస్సును చక్క దిద్దుకోవడం.
2) ఆరోగ్య పరిరక్షణ.
3) సహనం, ధీరత్వ శక్తులను పెంపొంది ంచుకోవడం.
4) పేదల బాధలను అర్థం చేసుకొనుట.
5 ) సంపన్నులు మరియు క్రింది తరగతుల మధ్య సమన్వయ బోధనలు.
6) ప్రకాశించు హృదయం. (దివ్యదృష్టి శక్తిని పెంపొందించు కోవడం)

1- ఈ రమజాన్ మాసంలో పవిత్ర ఖుర్‌ఆన్ పఠనమును ఒక్కసారి అయినా పూర్తి చేయాలి.

2- ఖుర్‌ఆన్ చదవడం రాని వారు ఈ మాసంలో యస్సర్నల్ ఖుర్‌ఆన్‌ను పూర్తి చేయుటకైన ప్రయత్నించాలి.

3- అరబి భాషలో ఖుర్‌ఆన్ చదవడం రాని వారు తెలుగు భాషలోని అనువాదంను ఒకసారి పూర్తిగా చదవాలి.

4- ప్రతి రోజు అధికముగా దురూద్ షరీఫ్‌ను పఠించాలి.

5- ప్రతి రోజు కొన్ని నిమిషాలు ఏకాంతంలో కూర్చొని శక్తి వంతమైన సృష్టిని పరిశీలిస్తూ, దేవుని లక్షణాలను గుర్తుచేసుకుంటూ ఆయా లక్షణాలకు అనుగుణముగా దుఆలు చేసుకోవాలి.

6- తహాజ్జుద్ మరియు ఇతర నవాఫిల్ నమాజ్‌లను క్రమం తప్పకుండా సల్పుటకు ప్రయత్నించవలెను.

7- ఈ రమజాన్ మాసంలో ఏదేని ఒక సత్కార్యమును అలవర్చు కోవలెను. అదే విధముగా మన ఆధ్యాత్మిక ఎదుగుదలకు అడ్డుపడు తున్న ఒక చెడును వదిలివేయుటకు ప్రయత్నిం చవలెను.

8- అన్ని రకాల వృదా పనుల నుండి దూరముండవలెను.

9- ఈ రమజాన్ మాసంలో దైవ మార్గంలో ఖర్చు చేయండి. ప్రత్యేకించి తమ బంధువులకు, పొరుగువారికి, పేదలకు ప్రాధాన్యత నివ్వండి.

**దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:**

సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: అన్నపానియాల సేవన నుండి దూర ముండడమే ఉపవాసం అనబడదు. అందుకు అన్ని రకాల అనవసర విషయాలను మాట్లాడడం, అశ్లీలతను చర్చిచడం వంటి వాటిని వదిలి వేయడం అనే అర్థం కూడ ఉపవాసంలో గలదు. కావున ఓ ఉపవాస దీక్షులారా! ఒకవేళ ఎవరైనా మిమ్ములను దూషించినను, రెచ్చగొట్టినను, అతనితో నేను ఉపవాస దీక్షను పాటిస్తున్నానని తెల్పుము. ఎవరైతే ఉపవాస దీక్షలో ఉండి కూడ దూషించడం, ద్వేషించడం చేయుదురో వారి ఉపవాసం కేవలం ఆకలి దప్పికలతో ఉండడమే అనబడుతుంది. ఫలితముగా వారికి ఎలాంటి ప్రయోజనము చేకూరదు.

రమజాన్ మాసపు మొదటి 10 రోజులు కరుణా ప్రపూర్ణతతో కూడినవి.
రెండవ 10 రోజులు క్షమాభిక్షను యాచించునవి.
మూడవ 10 రోజులు నరకం నుండి మోక్షమును చేకూర్చునవి.
చివరి 10 రోజులలో ఈ దుఆను అధికముగా చదువవలెను.

**అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్, తుహిబ్బుల్ అఫ్వ్వ, ఫ'అఫు అన్నీ.**

(నూరుల్ ఇస్లాం శాఖ)

**సహ్రీ ప్రాముఖ్యత:-**

ఉపావాసం ఉండే సంకల్పముతో ఉషోదయానికి పూర్వం తీసుకునే అన్నపానియాలనే సహ్రీ అంటారు. సహ్రీ భుజించడం సున్నత్ (సాంప్రదాయం). మహా ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం స్వయముగా సహ్రీని భుజించేవారు. తమ అనుచరులను కూడ సహ్రీ భుజించాలని తాకీదు చేసేవారు. వారు (స) ఇలా ప్రవచించారు.

" మనం సహ్రీని భుజిస్తాం. ఇతర గ్రంథగ్రస్థులు (యూదులు, క్రైస్తవులు) సహ్రీని భుజించరు. ఇదే మనకు వారికి మధ్య ఉన్న వ్యత్యాసం."

**మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు:**

"సహ్రీని భుజించండి, సహ్రీ భుజించడంలో ఎంతో శుభం గలదు." (ముస్లిం)

" రాత్రి వేళ ప్రార్థనల కోసం పగటి నిద్ర ద్వారా శక్తి పొందండి. వగటి వేళ రోజా పాటించుటకు సహ్రీని భుజించండి. "

(ఇబ్నేమాజా)

**సహ్రీ భుజించు సమయం:-**

సహ్రీ ఆలస్యముగా తినడం సున్నత్. ఇక్కడ ఆలస్యముగా అనగా ఉషోదయానికి కొన్ని నిమిషాలు ముందుగా అని అర్థం. కొందరు అర్థ రాత్రికే, మరి కొందరు ఉషోదయానికి చాలా సమయం ముందే సహ్రీ తినడం ముగిస్తారు. ఇది మంచి పద్దతి కాదు. సహ్రీ వేళ మరి కొన్ని క్షణాలలో పూర్తి అవుతుందని భావించిన వేళ సహ్రీ తినడం పూర్తి చేయాలి. ఇలా ఆలస్యముగా భుజించడమే పుణ్యప్రదమైనది.

హ్రజత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " హ్రజత్ జైద్ బిన్ సాబిత్ ఇలా తెల్పిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లంతో సహ్రీ భుజించాము. ఆ తరువాత వెంటనే హుజూర్ (స) ఫజర్ నమాజ్ కోసం లేచి నిలబడిరి."

మరల హ్రజత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " నేను జైద్ బిన్ సాబిత్‌ని ఉద్దేశించి సహ్రీకి, ఫజర్ అజాన్‌కు మధ్య ఎంత సమయం ఉండేది?. అని ప్రశ్నించాను. అందుకు జైద్ కేవలం ఐదు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను పఠించే సమయం ఉండి ఉంటుంది అని సమాధానం ఇచ్చిరి."

ఇక్కడ గమణించవలసిన విషయం ఏమిటనగా 5 పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను పటించుటకు అధికముగా 5 నుండి 7 నిమిషాలు పట్టవచ్చును. కావున దీనిని బట్టి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహ్రీని ఎంత ఆలస్యముగా భుజించేవారో తెలుస్తుంది. కావున ఫజర్ అజాన్‌కు 5 నుండి 10 నిమిషాల ముందు వరకు సహ్రీని భుజించ వచ్చును.

**నియ్యత్:- (సంకల్పం)**

ఉపవాసము పాటించుటకు నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం కూడ తప్పనిసరి. ఉపవాస సంకల్పం రాత్రివేళ యందు లేదా సహ్రీ భుజించిన తరువాత అయినా చేసుకొచ్చును.

నియ్యత్ (సంకల్ప దుఆ) పదాలు ఈ విధముగా గలవు. **"నవ అయితు అన్ అసూము ఘదన్ లిల్లాహి తఅలా మిన్ సౌమి రమజాన్."** లేదా " **నవఅయితు బి సౌమిన్ ఘదన్** " అని కూడ ఉచ్చరించవచ్చును.

కొన్ని సందర్భాలలో అనివార్య కారణాల వలన తెల్లవారు జామున పెందలాడ నిద్ర నుండి లేవలేకపోయినచో సహ్రీ భుజించలేదు కదా అని ఉపవాసంను మానుకోకూడదు. శక్తి ఉన్నచో నియ్యత్‌ను పఠించి ఆ రోజునాటి ఉపవాస దీక్షను పూర్తి చేయవచ్చును. లేదా ఆలస్యముగా తెల్లవారిన తరువాత లేచినందున ఒక గ్లాసు మంచి నీటిని లేదా పాలు త్రాగి నియ్యత్ పఠించి ఉపవాసమును పూర్తి చేయవచ్చును. అంతేగాని ఆరోజు ఉపవాసంను వదిలి వేయడం పాపమవుతుంది.

**ఇఫ్తార్:- (ఉపవాస విరమణ)**

కొందరు ఇఫ్తార్‌ను చాలా ఆలస్యముగా చేస్తుంటారు. ఇది మంచి పద్దతికాదు. నిర్ణయిత సమయంలో ఇఫ్తారు చేయడం మంచి పద్దతి. ఇఫ్తార్ ఖర్జూర పండ్లతో చేయడం సున్నత్. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించనిచో నీళ్ళతో గాని, పాలతో గాని అతి సులువుగా లభించు పదార్థముతో గాని ఇఫ్తార్ చేయవచ్చును. అంతేగాని ఇతర పదార్థాలతో ఇఫ్తారు చేసినచో భక్తి పరాయణకు అనువైనది కాదని భావించకూడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర పండ్లతో, మంచినీటితో ఇఫ్తార్ చేయమని తమ అనుచరులకు తాకీదు చేయడం కూడ వాస్తవమే. ఇందుకు కారణం అరబ్ దేశంలో ప్రతి ఇంటా ఖర్జూర పండ్లు సులభముగా లభించే అవకాశమున్నది. ఆపై అరబ్బులకు ఇది ఎంతో ఇష్టమైన అహారం.

ఇఫార్ చేయించడం కూడ పుణ్యకార్యమే. ఒక్క ఖర్జూర పండుతో ఇఫ్తార్ చేయించినను అది ఎంతో పుణ్యప్రదం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు:

" ఉపవాసికి ఇఫ్తార్ చేయించడం ఆని లేదా ముజాహిద్‌కు జిహాద్ సామాగ్రినివ్వడం గాని చేసిన వ్యక్తికి ఉపాసకుడికి, ముజాహిద్‌కు లభించేటంత పుణ్యఫలం లభిస్తుంది. "

**ఇఫ్తార్ దుఆ:**

ఇఫ్తార్ చేసే ముందు ఈ దుఆ పఠించాలి.

**" అల్లాహుమ్మ లకసుమ్తు వ అలా రిజ్‌ఖిక్ అఫ్తర్తు."** (అబూదావూద్)

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ ప్రసన్నత కోనవేఉవవానమును పాటించాను. నీవు అనుగ్రహించిన ఆహారంతోనే ఉపవాసం విరమిస్తున్నాను.

**ఉపవాసాన్ని భంగపర్చే విషయాలు:-**

1, అనవసరముగా నోటిలో ఉమ్మిని పోగుచేసి మింగడం.

2,వజూ సందర్భములో పుక్కిలించేటప్పుడు గాని, ముక్కులోకి నీరు ఎక్కించేటప్పుడు గాని నిర్లక్ష్యముగా వ్యవహరించటం.

3, పదే పదే ఆందోళన చెందం, కంగారు పడడం, భయపడడం.

4, పళ్ళపొడితో లేదా బొగ్గుతో పళ్ళు తోముకోవడం.

**ఉపవాసాన్ని భంగపర్చని విషయాలు:-**

1, ఉపవాస స్థితిలో మరచిపోయి ఏదైనా తినడం, త్రాగడం చేసినకూడ ఎలాంటి భంగం వాటిల్లదు.

2, పగటి పూట నిద్రించినప్పుడు స్నాము చేయవలసిన పరిస్థితి ఏర్పడడం (స్వప్న స్థలనం కావడం).

3, కళ్ళకు సుర్మా లేదా కాటుక పెట్టుకోవడం, తలకు నూనే రాసుకోవడం, సుగంద పరమళాల వాసన చూడడం, శరీరాన్ని మాలిష్ చేయడం మొ॥నవి.

4, ఉమ్మినీటిని, కఫాన్ని (తెమడం) మింగడం.

5, ఈగ గాని , దోమగాని, దుమ్ము కణాలు గాని నోటిలోకి వస్తే అప్రయత్నముగా మింగి వేయడం, అలాగే చుట్టా, బీడి సిగరేట్‌పొగ లేదా మరేదైనా పొగ గొంతులో దిగిపోవడం.

6, చెవిలో నూనేగాని, నీరుగాని దానంతటది పోవడం.

7, అప్రయత్నంగా వాంతి కావడం.

8, పళ్ళుతోము పుల్ల వాడటం వలన.

9, తీవ్రమైన ఎండ తాకిడికి తట్టుకోలేక నోటితో పుక్కిలించడం, ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం, తడి గుడ్డను కప్పుకోవడం.

10, ఎవరినైన ముద్దు పెట్టుకోవడం వలన గాని ఉపవాసానికి ఎలాంటి భంగము వాటిల్లదు.

**ఎలాంటి పరిస్థితులలో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును:-**

కొన్ని సందర్భాలలో ఊహించని పరిణామాలు ఏర్పడుతుంటాయి. మానవుడు ఆరోగ్యవంతునిగానే ఉన్నాను కదా అని ఉపవాస దీక్షను ప్రారంభించడం జరుగుతుంది. కాని ఊహించని పరిణామాల వలన, వారి ఆరోగ్యరీత్య ఎదురయ్యే సమస్యల కారణముగా తప్పని పరిస్థితులలో ఉపవాసంను భంగం చేయవలసి ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ముందు ప్రస్తావించడం జరుగుతుంది.

1, అకస్మాత్తుగా మూర్ఛవ్యాది గాని లేదా దురదృష్టవశాత్తు ఏదేని ప్రమాదం వాటిల్లినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

2, ఉపవాస దాటికి తట్టుకోలేక విపరీతంగా నీరసించిపోయినచో అన్నపానియాలు సేవించకపోతే ప్రాణమే పోతుందన్నంతగా తీవ్రమైన ఆకలి దప్పికలు ఏర్పడినప్పుడు భంగం చేయవచ్చును.

3, ఎవరికైనా పాముగాని, మరేదైనా విషపురుగు కాటు వేసినచో తక్షణవే మందువాడవలసిన పరిస్థితి ఏర్పడినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

4, ఉపవాస సమయంలో నెలసరి వచ్చినప్పుడు.

తరువాత రోజులలో భంగపర్చిన ఉపవాస దినములను పూర్తిచేసి ఉపవాస వ్రతమును పూర్తి చేయాలి.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 07 MAY 2020 Issue No. 19.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

1, ప్రతి వారం ఒక నఫిలి ఉపవాస వ్రతాన్ని పాటించిలి. దీని కొరకు స్థానికముగా వారములో ఏదైన ఒక రోజును గ్రామస్థులు లేదా పట్టణస్థులు నిర్ణయించుకోవాలి.

**2, ప్రతి రోజు రెండు రకాతుల నఫిలి నమాజ్‌ను సలుపవలెయును. ఈ నఫిలి నమాజ్‌ను నమాజే జొహర్ తరువాత, లేదా నమాజే ఇషా తరువాత నుండి నమాజ్ ఫజర్ వరకు ఈ నమాజ్‌ను సలుపవచ్చును.**

3, **బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం. అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మానిర్రహీం. మాలికి యౌమిద్దిన్. ఇయ్యాక నాబుదు, వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ, సిరాతల్లజీన అన్అమ్‌త అలైహిం, ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాలీన్. (ఆమీన్ )**

**అనువాదము:** అపార దయామయుడు అడుగనిదే ఇచ్చువాడు పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర, ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి. అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత. మేము నిన్నే ఆరాధింతుము. మేము నీ సహాయమునే అర్థింతుము. మమ్ము సత్పథమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారు ప్రవర్తించు మార్గమునందును, నీనిరాకరణమునకు గురి కాని వారి మార్గమునందును, సత్పథమును వదలనివారి మార్గము నందును మమ్ము నడిపింపుము.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

**4, రబ్బనా అఫ్‌రిఘ్ అలైనా సబ్‌రన్ వ సబ్బిత్ అక్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (అల్ బఖరహ్ 251)**

అనువాదము: ఓ మా ప్రభువా! మాపై సర్వక్షమాశక్తిని వర్షింపుము. (యుద్ధ రంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము. **(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**5, రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**6, అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహిం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుబువుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము

**(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**7, అస్తఘ్ ఫిరుల్లాహ రబ్బీ మిన్‌కుల్లి జన్‌బిన్ వ అతూబు ఇలైహి.**

అనువాదము: నా పాపముల క్షమాపణ కొరకు అల్లాహ్‌ను యాచింతును. అతడు నా ప్రభువు! అతని వైపే నేను మోకరిల్లుతును.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**8, సుబ్‌హానల్లాహి వబిహందిహీ, సుబహానల్లాహిల్ అజీమ్. అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వ ఆలె ముహమ్మద్.**

అనువాదము: అల్లాహ్ తాలా తన ప్రశంసలతో పవిత్రుడు. పవిత్రుడు మరియు చాలా గొప్పవాడు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు అతని సంతానముపై తమ అనుగ్రహమును అవతరింప జేయుము.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**9, అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

**10, రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ ఆఫిజ్‌ని,వన్‌సుర్‌ని, వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

**11, రబ్బనా అఘ్‌ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము.అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**12, యా రబ్బి ఫస్‌మఅ దుఅయీ వ మజ్జిక్ ఆదాఅక వ ఆదాయీ, వఅన్‌జుజ్ వాదక, వ అన్‌సుర్ అబ్దక, వ అరినా అయ్యామకా, వ షహ్హిర్‌లనా హుసామక, వలా తజర్ మినల్ కాఫిరీన షరీరా.**

అనువాదము: ఓ నా ప్రభువా! నీవు నా ప్రార్ధనలను ఆలకించుము.మరియు నీ శత్రువులను, నా శత్రువులను తూనతుకలు చేయుము.మరియు నీ వాగ్దానమును పూర్తిచేయుము. నీ భక్తులకు సహాయమును నొసంగుము. మాకు మా (శుభప్రదమైన) దినములను తిలకింపజేయుము, మా కొరకు నీవు ఖడ్గము చేత భూనుము. ధిక్కరించు వారిలో ఏ ఒక్క దుష్టిడిని వదలకుము.

**ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**“ మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము……… ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్దేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను.” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz